
## అన్ని రంగాలలో అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం





# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 02 డిసెంబరు, 2025 | పేజీలు :08


# సర్పంచ్ నామినేషన్ల సంఖ్యలో తీవ్ర గందరగోళం

### స్క్రూటిని తరువాత పెరిగిన అభ్యర్థుల సంఖ్య

### అధికారుల ప్రకటనల్లో తేడాలపై అభ్యర్థులు, ప్రజల తీవ్ర అసంతృప్తి

**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గం పరిధిలోని ఎడపల్లి మండలంలో సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రకటన ప్రక్రియలో చోటుచేసుకున్న తీవ్రమైన తప్పిదాలు, ప్రకటనల్లోని తేడాలు ప్రజలను, అభ్యర్థులను తీవ్ర గందరగోళానికి గురి చేస్తున్నాయి. మండల స్థాయి అధికారుల నిర్లక్ష్య వైఖరి ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుందని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**సంఖ్య పెరిగింది.. అనుమానాలు రేకెత్తించింది..**

సర్పంచ్ నామినేషన్ల స్వీకరణలో భాగంగా, చివరిరోజు శనివారం రాత్రి మొత్తం 110 సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్లు నమోదయ్యాయని మండల ఎన్నికల అధికారి(ఎంపీడీఓ) అధికారికంగా ప్రకటించారు. అయితే, మరుసటి రోజు పత్రాల స్క్రూటిని అనంతరం విడుదల చేసిన తుది ప్రకటనలో నామినేషన్ల సంఖ్య ఆకస్మాత్తుగా 112కు పెరగడం పలు అనుమానాలకు తావిచ్చింది. రెండు అదనపు నామినేషన్లు ఎప్పుడు, ఎలా దాఖలయ్యాయనే ప్రశ్నకు అధికారుల నుంచి సరైన సమాధానం లేకపోవడంతో ప్రజల్లో అనుమానాలు మరింత పెరిగాయి.

**కుర్నాపల్లిలో పొరపాటుపై గందరగోళం...**


ఈ గందరగోళానికి తోడు మండలంలోని కుర్నాపల్లి గ్రామానికి సంబంధించి అధికారులు విడుదల చేసిన వివరాలు స్థానికులను తీవ్ర గందరగోళానికి గురి చేశాయి. వాస్తవానికి కుర్నాపల్లి గ్రామంలో ఐదు నామినేషన్లు మాత్రమే దాఖలు అయినప్పటికీ, పత్రాల పరిశీలన అనంతరం మండల అధికారులు మీడియాకు విడుదల చేసిన వివరాల్లో ఏడు నామినేషన్లు నమోదయ్యాయని పేర్కొన్నారు. ఈ అంశంపై స్థానిక రిటర్నింగ్ అధికారులను ప్రశ్నించగా, వాస్తవానికి కుర్నాపల్లిలో ఐదు నామినేషన్లే దాఖలయ్యాయని, అయితే ఎంపీడీఓ కార్యాలయం నుంచి వివరాలు విడుదల చేయడంలో ఈ పొరపాటు జరిగిందని వారు తెలిపారు. ఈ పొరపాటు మండల స్థాయి కార్యాలయంలోనే జరిగిందని స్పష్టమవుతోంది.

**పారదర్శకతపై ప్రశ్నలు..**

అత్యంత కీలకమైన ఎన్నికల ప్రక్రియలో ముఖ్యంగా నామినేషన్ల నమోదు వంటి కీలక సందర్భంలో ఇలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోవడం పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. నామినేషన్ల వివరాల్లో జరిగిన ఈ వైఖరి కారణంగా అభ్యర్థులు, గ్రామస్తులు, రాజకీయ వర్గాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ లోపభూయిష్ట ప్రక్రియ మొత్తం ఎన్నికల నిర్వహణపై స్థానిక ప్రజలకు నమ్మకం కోల్పోయేలా చేస్తుందని మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఉన్నతాధికారుల జోక్యం కోసం డిమాండ్...**

ఎడపల్లి మండలంలో ఎన్నికల నిర్వహణపై నమ్మకం కోల్పోకుండా ఉండాలంటే ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలని స్థానికులు, అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. నామినేషన్ల రికార్డులను పారదర్శకంగా, సమగ్రంగా పరిశీలించి, తప్పిదాలకు కారణమైన సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. భవిష్యత్ ప్రక్రియలు ఎలాంటి లోపాలు లేకుండా సాఫీగా కొనసాగే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు ఉన్నతాధికారులను అభ్యర్థిస్తున్నారు.




29.11.2025

PROFORMA - II(A) - Abstract Report on Filing of Nominations by Sarpanches-Phase I

(To be sent every day from the date fixed for receipt of Nominations till the last date for receipt of Nominations i.e., from 27.11.2025 to 29.11.2025, 30.11.2025 to 02.12.2025 & 03.12.2025 to 05.12.2025)

| Sl.No | Name of the District | Name of the Division | Name of the Mandal | Name of the Gram Panchayat Notified in Phase-I | GP Notified for Poll | No. of Nomination filed on (27.11.2025) | No. of Nomination filed on (28.11.2025) | No. of Nomination filed Today (29.11.2025) | Cumulative total No. of Nominations filed |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 1 | Nizamabad | Bodhan | Yedapalle | Ambam(Y) | Yes | 1 | 0 | 4 | 5 |
| 2 | Nizamabad | Bodhan | Yedapalle | ARP Camp | Yes | 0 | 0 | 9 | 9 |
| 3 | Nizamabad | Bodhan | Yedapalle | Bapu Nagar | Yes | 0 | 0 | 2 | 2 |
| 4 | Nizamabad | Bodhan | Yedapalle | Brahmanpally | Yes | 2 | 0 | 4 | 6 |
| 5 | Nizamabad | Bodhan | Yedapalle | Dharmaram | Yes | 1 | 3 | 4 | 8 |
| 6 | Nizamabad | Bodhan | Yedapalle | Dubba Thanda | Yes | 0 | 1 | 3 | 4 |
| 7 | Nizamabad | Bodhan | Yedapalle | Jaithapur | Yes | 0 | 0 | 7 | 7 |
| 8 | Nizamabad | Bodhan | Yedapalle | Jamlam | Yes | 0 | 0 | 4 | 4 |
| 9 | Nizamabad | Bodhan | Yedapalle | Janakampet | Yes | 1 | 1 | 11 | 13 |
| 10 | Nizamabad | Bodhan | Yedapalle | Kurnapally | Yes | 0 | 0 | 5 | 5 |
| 11 | Nizamabad | Bodhan | Yedapalle | Mangalpahad | Yes | 1 | 0 | 5 | 6 |
| 12 | Nizamabad | Bodhan | Yedapalle | MSC Farm | Yes | 1 | 1 | 3 | 5 |
| 13 | Nizamabad | Bodhan | Yedapalle | Nehrunagar | Yes | 0 | 3 | 7 | 10 |
| 14 | Nizamabad | Bodhan | Yedapalle | Pocharam | Yes | 1 | 1 | 2 | 4 |
| 15 | Nizamabad | Bodhan | Yedapalle | Thanakalan | Yes | 1 | 0 | 7 | 8 |
| 16 | Nizamabad | Bodhan | Yedapalle | Waddepally | Yes | 0 | 1 | 4 | 5 |
| 17 | Nizamabad | Bodhan | Yedapalle | Yedapally | Yes | 0 | 4 | 5 | 9 |
|  |  |  |  | TOTAL | 17 | 9 | 15 | 86 | 110 |



PROFORMA - II(A) - Abstract Report on Filing of Nominations by Sarpanches-Phase I

(To be sent every day from the date fixed for receipt of Nominations till the last date for receipt of Nominations i.e., from 27.11.2025 to 29.11.2025, 30.11.2025 to 02.12.2025 & 03.12.2025 to 05.12.2025)

| Sl.No | Name of the District | Name of the Division | Name of the Mandal | Name of the Gram Panchayat Notified in Phase-I | GP Notified for Poll | No. of Nomination filed on (27.11.2025) | No. of Nomination filed on (28.11.2025) | No. of Nomination filed Today (29.11.2025) | Cumulative total No. of Nominations filed |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 1 | Nizamabad | Bodhan | Yedapalle | Ambam(Y) | Yes | 1 | 0 | 4 | 5 |
| 2 | Nizamabad | Bodhan | Yedapalle | ARP Camp | Yes | 0 | 0 | 9 | 9 |
| 3 | Nizamabad | Bodhan | Yedapalle | Bapu Nagar | Yes | 0 | 0 | 2 | 2 |
| 4 | Nizamabad | Bodhan | Yedapalle | Brahmanpally | Yes | 2 | 0 | 4 | 6 |
| 5 | Nizamabad | Bodhan | Yedapalle | Dharmaram | Yes | 1 | 3 | 4 | 8 |
| 6 | Nizamabad | Bodhan | Yedapalle | Dubba Thanda | Yes | 0 | 1 | 3 | 4 |
| 7 | Nizamabad | Bodhan | Yedapalle | Jaithapur | Yes | 0 | 0 | 7 | 7 |
| 8 | Nizamabad | Bodhan | Yedapalle | Jamlam | Yes | 0 | 0 | 4 | 4 |
| 9 | Nizamabad | Bodhan | Yedapalle | Janakampet | Yes | 1 | 1 | 11 | 13 |
| 10 | Nizamabad | Bodhan | Yedapalle | Kurnapally | Yes | 0 | 0 | 7 | 7 |
| 11 | Nizamabad | Bodhan | Yedapalle | Mangalpahad | Yes | 1 | 0 | 5 | 6 |
| 12 | Nizamabad | Bodhan | Yedapalle | MSC Farm | Yes | 1 | 1 | 3 | 5 |
| 13 | Nizamabad | Bodhan | Yedapalle | Nehrunagar | Yes | 0 | 3 | 7 | 10 |
| 14 | Nizamabad | Bodhan | Yedapalle | Pocharam | Yes | 1 | 1 | 2 | 4 |
| 15 | Nizamabad | Bodhan | Yedapalle | Thanakalan | Yes | 1 | 0 | 7 | 8 |
| 16 | Nizamabad | Bodhan | Yedapalle | Waddepally | Yes | 0 | 1 | 4 | 5 |
| 17 | Nizamabad | Bodhan | Yedapalle | Yedapally | Yes | 0 | 4 | 5 | 9 |
|  |  |  |  | TOTAL | 17 | 9 | 15 | 88 | 112 |

# బంజపల్లిలో కాంగ్రెస్ బలం విస్తరణ




**ప్రజాపక్షం/నిజాంసాగర్:** కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లిఖార్జున్ ఆధ్వర్యంలో సోమవారం నిజాంసాగర్ మండలం బంజపల్లి గ్రామపంచాయతీ పరిధిలో పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎస్సీ కాలనీకి చెందిన సీనియర్ నాయకులు మాసంపల్లి కృష్ణ, మాసంపల్లి రవి, కంబాపురంర డాకయ్య, కంబపురం వెంకయ్య, అంద్యల కృష్ణ, అంద్యల బాలయ్య, అంద్యల మొగులయ్య సలహ పలువురు బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరారు. మల్లికార్జున్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతమవుతుందని వారు అన్నారు.

### కలెక్టరేట్ పరిపాలన అధికారిగా

# బాధ్యతలు స్వీకరించిన బండి ప్రకాష్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** కలెక్టరేట్ పరిపాలన అధికారిగా సోమవారం రోజున బండి ప్రకాష్ బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్ పరిపాలన అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను మర్యాద పూర్వకంగా కలిశారు.



### పకడ్బందీగా పంచాయతీ ఎన్నికల

# నిర్వహణకు చర్యలు

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు.సోమవారం జిల్లా పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల ర్యాండమైజెషన్ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వారిగా సిబ్బంది కేటాయింపు నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని అన్నారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ టియాప్ లో నమోదు చేయాలని అన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి ప్రోక్యూర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందేలా చూడాలని అన్నారు. మండల కేంద్రాలకు అవసరమైన మేర బ్యాలెట్ బాక్సులు త్వరితగతిన పంపాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, అధికారులు, పాల్గొన్నారు.



# ఎయిడ్స్ లక్షణాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఐడిఓసి కార్యాలయం నుంచి కొత్త బస్టాండ్ మీదుగా గవర్నమెంట్ మెడికల్ కాలేజీ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మెడికల్ కాలేజీ లోని ఆడిటోరియంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జగిత్యాల జిల్లా వైద్యాధికారి డా. కె.ప్రమోద్ కుమార్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.సునీల్ కుమార్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.ఎం.జి కృష్ణమూర్తి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. జిల్లా ఎయిడ్స్ మరియు క్షయ వ్యాధి ప్రోగ్రాం ఆఫీసర్ డా.ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి వాటి యొక్క లక్షణాల గురించి ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించాలని సూచించారు.మన జగిత్యాల జిల్లాలో దాదాపు 2573 మంది వరకు వ్యాధిగ్రస్తులకు ఏ.ఆర్.టి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరంలో 83 మంది ఎయిడ్స్ బారిన పడ్డారని అందులో 6 గురు గర్భవతులకు డెలివరీ చేశామని తెలిపారు. అనంతరం క్విజ్ కాంపిటీషన్ మరియు ఎస్సే రైటింగ్ లలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. పలువురు వక్తలు ఎయిడ్స్ వ్యాధి గురించి విపులంగా చర్చించారు. మెరుగైన వైద్య సేవలు అందించిన సిబ్బందికి కూడా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ జనరల్ సెక్రెటరీ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డాక్టర్ సుధీర్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్, వైద్య సిబ్బంది, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** మండల కేంద్రంలోని అడవిపదిర గ్రామానికి చెందిన పని శ్రీనివాస్ (48) సోమవారం ఉదయం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివారాల ప్రకారం కుటుంబ, ఆర్థిక సమస్యలతో ఆత్మహత్యకు చేసుకున్నాడని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వేముల లక్ష్మణ్ తెలిపారు.

## తాగుడు బానిసై ఉరి వేసుకుని వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/జగిత్యాలరూరల్:** ఆల్కహాల్ తాగుడు బానిసై తాగడం మానలేక పోతున్నాననే బాధతో ఉరి వేసుకుని వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం జగిత్యాల మండల కేంద్రంలో చోటు చేసుకుంది. జగిత్యాల రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు జగిత్యాల రూరల్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గుండ భీమ లింగం తండ్రి రాజయ్య 59 సంవత్సరాలు, అను అతడు గత కొద్దిరోజులుగా ఆల్కహాల్ తాగుడు బానిసై తాగడం మానలేక పోతున్నాననే బాధతో సోమవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో తన ఇంట్లో తనకు తానుగా ఉరి వేసుకుని చనిపోయి నాడు అని మృతుని భార్య గుండ లింగవ్వ ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసు వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నమని తెలిపారు.

## సబ్ డివిజన్ ఎడిఇగా బాధ్యతల స్వీకరణ

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** మల్లాపూర్ సబ్ డివిజన్ విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఎడిఇగా అమరేందర్ సోమవారం బాధ్యత స్వీకరించారు. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని సబ్ డివిజన్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించగా విద్యుత్ శాఖ సిబ్బంది ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏడీఈ మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్ సేవలను మరింతగా బలోపేతం చేస్తూ వినియోగదారుల సమస్యలను వెనివెంటనే పరిష్కరించడంలో ప్రత్యేక చొరవ చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఏడిఈ దురిశెట్టి మనోహర్, ఏఈ వినీత్ రెడ్డి, లైన్మెన్ రవితేజ విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులున్నారు.

## స్టీల్ వ్యాపార సంఘాల ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ

**ప్రజాపక్షం/మల్యాల :** బాధిత కుటుంబాలకు జగిత్యాల వర్తక,స్టీల్ వ్యాపార సంఘాల ఆధ్వర్యం లోనిత్యావసర సరుకులను జగిత్యాల డి ఎస్ పి రఘు చందర్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమం లో మల్యాల సిఐ నీలం రవి,ఎస్సై నరేష్ కుమార్, వర్తక సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలు వెల్లడి



**ప్రజాపక్షం/రామగిరి :** రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.వారు మాట్లాడుతూ నవంబర్ నెలలో రామగుండం3 ఏరియాకు నిర్దేశించిన 5.70 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 4.09 లక్షల టన్నులు అనగా 72 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, కంపనీ డిపార్ట్మెంట్ షావల్స్ కు నిర్దేశించిన 12.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 13.11 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 105 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అలాగే ఆఫ్ లోడింగ్ కు నిర్దేశించిన 48 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 12.47 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి వెలికి తీసి 26 శాతం సాధించిందని, అదేవిధంగా 5.18లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ నవంబర్ నెలలో ఓ.సి.పి1 గనికి నిర్దేశించిన 3.20 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 1.20 లక్షల టన్నులు అనగా 38 శాతం, ఓ.సి.పి2 గనికి నిర్దేశించిన 2.50 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2.89 లక్షల టన్నులు అనగా 116 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు.

## ఉత్తమ సేవా,ప్రతిభ అవార్డుల కోసం దరఖాస్తు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** డిసెంబర్ 6లోపు వివిధ రంగాలలో ఉత్తమ సేవా/ప్రతిభ కనబరిచిన క్రైస్తవ వ్యక్తులు లేదా సంస్థలు అవార్డుల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీస్ సంక్షేమ (ఇంచార్జ్ )అధికారి పి.నరేష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ (మైనారిటీస్) ఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు క్రిస్మస్ 2025 సంబరాలలో భాగంగా సామాజిక, విద్యా , వైద్య , సాహిత్యం, కళా, క్రీడా మొదలగు వివిధ రంగాలలో ఉత్తమ సేవ, ప్రతిభ కనబరిచిన ప్రతిభావంతులైన క్రైస్తవ వ్యక్తులను, సంస్థలను తెలంగాణ ప్రభుత్వం సత్కరిస్తుందని తెలిపారు. 30 సంవత్సరములకు పైబడి ఉత్తమ సేవ/ప్రతిభ కనబరిచిన వ్యక్తులు లేదాసామాజిక, విద్యా, వైద్య రంగాలలో ఉత్తమ సేవ/ప్రతిభ కనబరిచిన సంస్థల నుండి నామినేషన్లు స్వీకరిస్తున్నామని, నామినేషన్ ఫారాలు మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ (మైనారిటీస్) ఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్ నందు గల కార్యాలయం నుండి వ్యక్తిగతంగా గాని లేదా www.tscmfc.in వెబ్ సైట్ నుండి డౌన్లోడ్ చేసుకొని పొందవచ్చునని, పూర్తి చేసిన నామినేషన్లను జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి, పెద్దపల్లి కార్యాలయంలో డిసెంబర్ 6 సాయంత్రం 5 గంటల వరకు సమర్పించాలని,ఇతర వివరాల కొరకు 040 23391067 నెంబర్ నందు సంప్రదించాలని పి.నరేష్ కుమార్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మోడల్ స్కూల్లో 'నషా ముక్త్ భారత్ అభియాన్'



**ప్రజాపక్షం/వీర్నపల్లి:** సమాజంలో వివక్షతలేని మనుషులు ఉండాలని మహిళ సాధికారత జిల్లా జెండర్ స్పెషలిస్ట్ దేవిక అన్నారు. సోమవారం మండలంలోని మోడల్ స్కూల్ నందు నషాముక్తా భారత్ అభియాన్, మిషన్ పరివర్తన, మహిళ సాధికారత, సఖీ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నివారణ, బాల్య వివాహాలు మహిళలపై జరుగుతున్న హింస వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెల్ఫోన్ వినియోగం వల్ల అనేక అనర్థాలు జరుగుతున్నాయని, తమ ఫోటోలు డీపీలుగా పెట్టడం వల్ల మార్ఫింగ్ చేసి బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉందన్నారు. అలాగే 100, 1098 హెల్ప్లైన్ నెంబర్ల గురించి తెలియజేశారు. డ్రగ్స్ కలిగివున్న, వినియోగించిన, సరఫరా చేసిన క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని జిల్లా కమ్యూనిటీ ఎడ్యుకేటర్ జనార్ధన్ మంద తెలిపారు. ఇంట్లో ఉండాల్సిన ధనియాలు, బెల్లం, పిండి, కిస్మిస్, టిస్యూ పేపర్స్ వంటివి ఎవరిదగ్గరైన ఉంటే అవి డ్రగ్స్గా గుర్తించాలని అన్నారు. డ్రగ్స్కు అలవాటు పడిన, సరఫరా చేసిన, విక్రయించిన 1908కు సమాచారం అందించాలని కోరారు. మహిళలు హింసకు గురైతే సఖి కేంద్రాన్ని సంప్రదించాలని 181 హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చయాలని కేస్ వర్కర్ కవిత సూచించారు. మహిళలు,బాలికలు వివక్షకు, హింసకు గురైతే వారికి సఖి అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో, తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు అజారుద్దీన్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ ను కలిసిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ అన్వర్, న్యాయవాది రమణారెడ్డి పాల్గొన్నారు.

## ఏయిడ్స్పై అవగాహన.. మానవహారం

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** ఆరోగ్యసంరక్షణతో పాటుగా ప్రపంచ ఏయిడ్స్ వ్యాధి నిర్మూలన పై డిసెంబర్ ఒకటోతేదిన నిర్వహిస్తారు. ఈవ్యాధిపై ఎల్లారెడ్డిపేట ఆరోగ్యాధికారులు అవగాహన కల్పించారు. సోమవారం మండల వైద్యాధికారిని డాక్టర్సరియా మాట్లాడుతూ వ్యాధిగ్రస్తులను ప్రేమిద్దామని అంటరానివారిలా చూడకూడదన్నారు. దుమాల ఏకలవ్య గురుకులంలో విద్యార్ధిని విద్యార్థులకు వివరించారు. మానవహారంగా నిలిచి తగిన జాగ్రత్తలు తెలిపారు. నివారణ ఒక్కటే మార్గమని అధికారులు అన్నారు. ప్రిన్సిపల్ మంజిత్, వైద్యాధికారులు ఆనంద్శట్, వైష్ణవి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి సర్పంచ్ బరిలో కొండ

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన కొండరమేశ్గౌడ్ను బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీకి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్,జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య అండదండలు పుష్కలంగానే లభించాయి.గొల్లపల్లిలో పాశందేవిరెడ్డి నిలుస్తారని మరో ఇద్దరు ఆశావాహులు వెనుదిరిగారు.పార్టీకి కట్టుబడుతూనే అభ్యర్థి కొండరరమేశ్గౌడ్కు ఆశీస్సులు తెలుపుతామని పార్టీనాయకులు ఖండితంగా ఉన్నారు. అభివృద్ధియే ధ్యేయంగా పనిచేస్తానని మీడియా ప్రకటనలో అన్నారు.గతంలో ఏఎంసీగా పనిచేశానని నాఅభివృద్ధి ప్రజలకు తెలుసునని అన్నారు.నన్ను ఆశీర్వదిస్తే తప్పకుండా గ్రామప్రజలకు ఏఅవసరమొచ్చినా 24గంటలు అందబాటులో ఉంటానని హామీఇచ్చారు.డిసెంబర్ 5న నామినేషన్ వేస్తామని అన్నారు.

## ఘనంగా గీతాజయంతి వేడుకలు

**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం తీగల ధర్మారం గ్రామంలో సోమవారం గీతాజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తీగల ధర్మారంలోని శ్రీ కృష్ణ గీతాశ్రమంలో శ్రీకృష్ణ భగవానుడికి అభిషేకం, తులసి పూజ, గోపూజ, ధ్వజారోహణము, భగవద్గీత పారాయణం, గీతా యజ్ఞము, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. లోక కళ్యాణార్థం మహా మృత్యుంజయ హోమం జరిపారు. అనంతరం పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిపారు.ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ గీతాశ్రమ అధ్యక్షులు వేముల రాజిరెడ్డి, జంగిలి ప్రభాకర్, వేముల రాం రెడ్డి, గంధం రమేష్, వేముల మల్లన్న, సుధాకర్ రెడ్డి, రామన్న, కొసన జీవన్ రెడ్డి, రంగ పెల్లి సుధాకర్ రావు, బాపురెడ్డి, జలపతి, మహిళలు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల కేంద్రాలు ఏర్పాటు


**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల పరిధిలోని 27 గ్రామ పంచాయతీలకు , 246 వార్డులకు జరిగే రెండవ సాధారణ గ్రామ పంచాయతి ఎన్నికలు 2025 మూడవ విడతలో భాగంగా నామినేషన్ల స్వీకరణ కోసం ఆరు క్లస్టర్లు గా విభజించడం జరిగిందని ఎంపీడీవో రవీందర్ రావు తెలిపారు.ఆరు క్లస్టర్ల గ్రామ పంచాయతీ లలో ఈనెల 3 నుండి 5 శుక్రవారం వరకు కింద తెలిపిన క్లస్టర్ గ్రామపంచాయతీలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు గ్రామాల వారిగా నామినేషన్లు స్వీకరించబడును.గొల్లపల్లి క్లస్టర్ గ్రామ పంచాయతీ లో గొల్లపల్లి, గోవిందుపల్లి,రాపల్లి గ్రామాలకు సంబంధించిన సర్పంచ్ , వార్డు సభ్యుల నామినేషన్లు స్వీకరించబడతాయి. రాఘవపట్నం క్లస్టర్ గ్రామపంచాయతీ పరిధిలో రాఘవపట్నం, గంగదేవిపల్లి, అగ్గిమల్ల, గుంజపడుగు గ్రామాలకు , తిరుమలాపూర్ (పిడి) క్లస్టర్ పరిధిలో తిరుమలాపూర్(పిడి), లక్ష్మీ పూర్, రంగదాముని పల్లి గ్రామాలకు, గామ పంచాయతీలకు సంబంధించిన ఎన్నికలలో సర్పంచ్ గా ,వార్డు సభ్యులుగా పోటీ చేయు అభ్యర్థులు తమ గ్రామ పంచాయతీలకు కేటాయించబడిన నామినేషన్ కేంద్రంలో మాత్రమే నామినేషన్ పత్రాలు నిర్ణీత సమయంలో సమర్పించాలని ఎంపీడీవో అన్నారు.

# విద్యార్థులకు ఆది గురువులు తల్లిదండ్రులే



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** విద్యార్థులకు ఆది గురువులు వారి తల్లిదండ్రులేనని నోబెల్ పాఠశాల కరెస్పాండెంట్ ఎర్రోజు మోహన్ రాజా అభిప్రాయపడ్డారు. పెద్ద కల్వలలోని పాఠశాల ఆవరణలో సోమవారం తల్లిదండ్రులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో భాగంగా పిల్లల్ని పెంచడంలో తల్లిదండ్రుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ రాజా మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో విద్యార్థులను భాగస్వాములను చేయడానికి ఉపాధ్యాయులతో పాటుగా తల్లిదండ్రుల పాత్ర కూడా ఉంటుందనే విషయాన్ని తెలియజేయడమే కార్యక్రమ ఉద్దేశ్యమన్నారు. తల్లిదండ్రులు వారి వారి మనోగతాలను ఇలాంటి వేధికల మీద పంచుకోవడం వల్ల ఇతరుల జీవితాలు ప్రభావితమవుతాయని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు తమ సూచనలు సలహాలను అందించారు. అనంతరం పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందించారు. ఈ సమావేశంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం



**ప్రజాపక్షం/ముత్తారం :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథనిలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐక్యూఏసి, ఎన్ఎస్ఎస్ జువాలజీ విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ పరిషయ్య మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన విద్యార్థినీ విద్యార్థులకు ఉండాలని తెలియజేశారు.జువాలజీ అధ్యాపకులు దుర్గం కృష్ణ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధికి కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమాజంపై ఎయిడ్స్ ప్రభావం గురించిన అంశాల గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ,చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, ముఖ్య అతిథి డాక్టర్ స్రవంతి,అధ్యాపకులు అమర్నాథ్, ముకుందం, శేఖర్, శ్రీధర్, ఫర్జానా, మానస, బోధ నేతర సిబ్బంది శ్రీనివాస్, రాజు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్:** డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలోని పరేడ్ గ్రౌండ్ నందు ఉదయం 9 గంటల నుండి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని ఈ వేడుకలలో భారీ సంఖ్యలో దివ్యాంగులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు సోమవారం ఆ ఒక ప్రకటనలో తెలిపారు.

## బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడించిన ఎపిఎ జిఎం

**ప్రజాపక్షం/రామగిరిః** నవంబర్ నెల బొగ్గు ఉత్పత్తి వివరాలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వారు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కు నవంబర్ నెలలో నిర్దేశించిన 1.65 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.17 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి కృషి చేయాలని అన్నారు.అలాగే డిసెంబర్ రెండవ వారంలో 3వ ప్యానల్ లాంగ్వాల్ సాల్వేజింగ్ పనులను పునః ప్రారంభిస్తామని అన్నారు.

## భగవద్గీత పఠనంతోనే నైతిక విలువలు




**ప్రజాపక్షం/కరీంనగర్:** నైతిక విలువలు పతనమవుతున్న నేటి సమాజంలో భగవద్గీత పఠనంతోనే వాటిని పెంపొందించుకోవచ్చని, విద్యార్థులు రోజుకో పద్యం చొప్పున పఠించాలని పారమిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ అన్నారు. నగరంలోని పారమిత విద్యా సంస్థలలో సోమవారం గీతా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రధానోపాధ్యాయులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు భగవద్గీత శ్లోకాలను ఆలపించడం, భగవద్గీత ఆవిర్భావం, సమాజంపై దాని ప్రభావాన్ని వివరించడం ఆకట్టుకుంది. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ సందర్భంగా ప్రినిపల్ ప్రశాంత్ మాట్లాడుతూ భరతఖండంలో జన్మించినందుకు ప్రతి ఒక్కరూ ధన్యులని, జన్మను సార్థకం చేసుకునేందుకు పవిత్ర గ్రంథమైన భగవద్గీతను ప్రతి ఒక్కరు ఇంటిలో ఉంచుకోవాలని సూచించారు. భగవద్గీత ద్వారా జ్ఞానాన్ని సంపాదించి పదిమందికి నైతిక విలువలు నేర్పాలని విద్యార్థులకు ఉద్బోధించారు. సంస్థల చైర్మన్ డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు విద్యార్థులను అభినందించారు. పోషకులకు గీతా జయంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, ప్రాచీ, వినోద రావు, ప్రసాద్, హనుమంతరావు, బాలాజి, కవిత, గోపి కృష్ణ, శ్రీకర్, శర్మిష్ఠ, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఐటియు రాష్ట్ర మహాసభలు



**ప్రజాపక్షం / కరీంనగర్ :** మెదక్ పట్టణ కేంద్రంలో జరగనున్న సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) తెలంగాణ రాష్ట్ర ఐదవ మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల రమేష్ పిలుపునిచ్చారు. శంకరపట్నం మండలంలోని ఉద్యోగ, కార్మిక వర్గాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో మెదక్ లో ఈ మహాసభలు జరగనున్నాయి. రాష్ట్ర మహాసభల సందర్భంగా డిసెంబర్ 7న ఉదయం 11.30 గంటలకు మెదక్ లోని చిల్డ్రన్ పార్కులో బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ సభకు సిఐటియు ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బివి రాఘవులు ముఖ్యఅతిథిగా హాజరవుతారని, అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ కె హేమలత, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్ పాల్గొంటారని వివరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ 1970 నుంచి సిఐటియు కార్మిక వర్గాన్ని ఏకం చేస్తూ హక్కుల కోసం పోరాడుతోందని అన్నారు. నయా ఉదారవాద, మత విధానాలు అమలు చేస్తున్న ఈ తరుణంలో కార్మిక వర్గాన్ని ఐక్యపరిచేందుకు, పోరాటాలకు పదును పెట్టేందుకు ఈ మహాసభలు వేదిక కానున్నాయని తెలిపారు. దేశ సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్న ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు ఇమ్మడి చక్రపాణి, బొజ్జ శ్రీకాంత్, మాటూరి రాజు, బొజ్జ అశోక్, బొజ్జ శ్రావణ్, మేకల జగన్, బొజ్జ తిరుపతి పాల్గొన్నారు.

## ఘనంగా భగవద్గీత దినోత్సవ వేడుకలు




**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** సోమవారం రోజున గాయత్రి విద్యానికేతన్ పాఠశాలలో భగవద్గీత దినోత్సవంను గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ మరియు కరస్పాండెంట్ రజనీ దేవి ఎంతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం భక్తి, ధర్మం జ్ఞానం, విలువలతో నిండిపోయింది.ఈ సందర్భంగా విద్యార్థులు భగవద్గీత 6వ అధ్యాయాన్ని పూర్తిగా చదివి, శ్లోకాలను శుద్ధోచ్చరణతో పారాయణం చేశారు. శ్లోకాల భావం పిల్లలలో ధర్మబోధ, నియమం, ధైర్యం, నైతిక విలువలను పెంపొందించేలా మార్గనిర్దేశనం చేసింది.తెలుగు మేడం సృజన భగవద్గీతలోని ముఖ్య సారాంశాన్ని పిల్లలకు అర్థమయ్యే రీతిలో వివరించారు. శ్రీకృష్ణ భగవానుడు చెప్పిన సనాతన ధర్మం, మనిషి జీవితంలో కష్టాలను ఎలా ఎదుర్కోవాలి, ఎలా గుణాలను అలవర్చుకోవాలి, ఎలా ధర్మపథంలో నిలబడాలి అనే సందేశాలను సమగ్రంగా వివరించారు.పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక నిజ జీవితంలో జరిగిన ఒక ప్రేరణాత్మక కథ ద్వారా సనాతన ధర్మం అర్థం, దాని విలువ, మరియు పిల్లలు పాటించాల్సిన సత్యం, దయ, క్రమశిక్షణ, వినయం వంటి గుణాలను వివరించారు. పిల్లల్లో శ్లోకాలు నేర్చుకునే ఉత్సాహాన్ని అభినందిస్తూ,శ్లోకాలు నేర్చుకునే పిల్లలు విలువలను ఆచరిస్తూ వెలుగులు నింపే పౌరులవుతారు.అనే సందేశాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని పర్వదినాన్ని విజయవంతంగా మార్చారు. భగవద్గీత బోధనలు విద్యార్థుల ఆత్మవిశ్వాసం, నైతికత, వ్యక్తిత్వ వికాసానికి ఎంతో తోడ్పడతాయని వారు అభిప్రాయపడ్డారు.పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులకు అభినందనలు తెలియజేసింది.

## మంథని తాసిల్దార్‌గా మహమ్మద్ అరీఫుద్దీన్

**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా మంథని తాసిల్దార్‌గా మహమ్మద్ అరీఫుద్దీన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మంథని ఎమ్మార్వోగా విధులు నిర్వహించిన కుమారస్వామి కలెక్టరేట్ సి సెక్షన్ కు బదిలీ కాగా పెద్దపల్లి కలెక్టరేట్ భూ విభాగంలో విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ అరీఫుద్దీన్‌ను మంథని తహసీల్దార్‌గా బదిలీ చేస్తూ జిల్లా పరిపాలనాధికారి ఉత్తర్వులు జారీ చేశారు.

## మంథనిలో గీతా జయంతి ఉత్సవం



**ప్రజాపక్షం/ముత్తారం:** మంత్రపురి లో విశ్వ హిందూపరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు ఆయన స్వగృహంలో గీతా జయంతి సందర్భంగా ఘనంగా హిందూ బంధువులు అందరి సమక్షంలో భగవద్గీత ఉత్సవం జరుపుకున్నారు. మంథనిలోని ప్రతి ఇంటికి భగవద్గీత చేరాలనే సంకల్పంతో పలువురికి భగవద్గీతా పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్తా, మంథని విశ్వ హిందూ పరిషత్ ప్రకండ ఉపాధ్యక్షులు రావుల సతీష్, ప్రధాన కార్యదర్శి బత్తుల సత్యనారాయణ, సత్సంగ ప్రముక రాజమౌళి గౌడ్, మట్ మందిర్ ప్రముక కొమురవెల్లి హరీష్ గుప్తా, సోషల్ మీడియా తూర్పాటి రాము,మాతృ శక్తి అధ్యక్షులు రావికంటి రేణుక,సభ్యులు గుండా శ్రీనివాస్,బొడ్డు వెంకటేష్, బెజ్జంకి డిగెంబర్,బండారి ప్రసాద్,వడ్ల కొండ శ్రావణ్ ,తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

**ప్రజాపక్షం/మల్యాల :** కొండగట్టులో జరిగిన అగ్ని ప్రమాద బాధితులకు గిరి ప్రదక్షణ సృష్టికర్త సురేష్ కుమార్ ఆత్మారాం నేతృత్వంలో సోమవారం నిత్యవసరా సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదం జరగడం చాలా దురదృష్టకరమని, ప్రమాదం జరిగిన తీరును బాధితులను అడిగి తెలుసుకొని వారిని ఓ దార్చాడు.ఆయన వెంట ఆదిరెడ్డి, స్వచ్ఛంద సంస్థ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఆర్థిక సహాయం చేసిన ఫ్రెండ్స్ యూత్

**ప్రజాపక్షం/మల్యాల :** కొండగట్టు అగ్ని ప్రమాదం లో సర్వసం కోల్పోయిన బాధితులకు మల్యాల మండలం ముత్యం పేట ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యం లో సోమవారం ఆర్థిక సహాయం చేశారు.ఈ సాయం బాధితులకు కొంత ధైర్యాన్ని కల్పిస్తుందని యూత్ సభ్యుడు వంశీ ఆన్నారు.కొండగట్టు బొమ్మల దుకాణాలు నిర్వహించుకుంటు జీవనం సాగిస్తున్న తరుణం లో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించి పూర్తి స్థాయిలో దుకాణములు కాలి పోవడం తో కట్టుబట్టలతో ఉన్న బాధిత కుటుంబాలకు ఫ్రెండ్స్ యూత్ సభ్యులు 10 వేల రూపాయల నగదు అందజేశారు. ఈ కార్యక్రమం లో వంశీ,సయ్యద్,గణేష్, వంశీ,శీను,మహేందర్,మహేష్,శశాంక్,అభి,సతీష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీత గొప్పతనాన్ని తెలుసుకోవాలి

**ప్రజాపక్షం/చొప్పదండి:** ఉరుకుల పరుగుల జీవితంలో మన పూర్వీకులు అందించిన భగవద్గీతను నేటితరం మరిచిపోవడం దురదృష్టకరమని, విద్యార్థులు ఆ మహా జ్ఞానాన్ని తెలుసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ సొప్పరి ప్రతాప్ అన్నారు. మండల కేంద్రంలోని గీర్వాణి విద్యాలయంలో భగవద్గీత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీతా జయంతి ఉత్సవాలలో కృష్ణార్జునుల గీతోపదేశ సన్నివేశం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. భగవద్గీత గొప్పతనాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్లు కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, యోగా మాస్టర్ సత్తినేని శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాల ఆర్థికాభివృద్ధి విద్యుత్ ఉత్పత్తిపై ఆధారపడి ఉంది

### మాజీ మంత్రి తాటి పర్తి జీవన్ రెడ్డి

**ప్రజాపక్షం/జగిత్యాలరూరల్ :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటి పర్తి జీవన్ రెడ్డి సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి విద్యుత్ ఉత్పత్తి పై ఆధారపడి ఉందని తెలంగాణ వ్యవసాయ ఆధారిత రాష్ట్రం అని మాజీ మంత్రి అన్నారు. ఉచిత విద్యుత్ అమలుతో వ్యవసాయం విద్యుత్ అధిక వినియోగం అవసరం అని రాష్ట్ర విభజనలో రాష్ట్రంపై భారం వేయకుండా కేంద్రం 2400 మెగా వాట్స్ కేటాయించిందని జీవన్ రెడ్డి తెలిపారు. రాబోయే ఇరవై ఏళ్లలో అవసరమయ్యే విద్యుత్ వినియోగం పరిగణలోకి తీసుకొని, ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. సోలార్, నీటి వనరులు ద్వారా చేపట్టే విద్యుత్ ఉత్తతికి తక్కువ వ్యయం అవుతుంది. థర్మల్ విద్యుత్ అధిక వ్యయంతో కూడుకున్నప్పటికీ గ్యారంటీ విద్యుత్, మెగా పవర్ ప్రాజెక్ట్స్ రామగుండం, పాల్వంచ, మక్నూల్, ఏర్పాటుఏర్పాటు చేస్తున్నారు. బొగ్గు లభ్యత ఉన్న స్థానంలో విద్యుత్ ఉత్పాదన ఏర్పాటు చేయాలి. రామగుండంలో జెన్ కో ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఫోటో



ఏర్పాటు చేయాలనీ రాజకీయాలకు అతీతంగా ఉద్యమం చేశారు. 2014 లో యాదాద్రి పవర్ జనరేషన్ ప్రతిపాదన చేశారు. రామగుండం లో విద్యుత్ ఉత్పతి వ్యయం తక్కువగా ఉంటది. యాదాద్రి కన్నా రామగుండంలో విద్యుత్ నిర్మాణ వ్యయం తగ్గుతుంది. ప్రస్తుత విద్యుత్ యూనిట్ ధర.. భవిషత్ ధరతొ పోల్చడం ఏమిటి.. విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణాలను ప్రతిపక్షాలు విమర్శిస్తున్నారు. ప్రతి అంశాన్ని విమర్శించడం సరికాదు..నిర్మాణాత్మకంగా ఆలోచించాలి. భవిషత్ తరాల కోసం వినియోగం కోసం రామగుండంలో 2400 మెగా వాట్ ల ఏర్పాటు చేస్తున్నాం. ముసి వేసిన బీ థర్మల్ ప్లాంట్ స్థానంలో మరో ప్లాంట్ ఏర్పాటు రామగుండం ప్రాంత ప్రజల ఆకాంక్ష అని మాజీ మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భవిషత్ తరాల అవసరాల కోసం ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తుంటే ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ప్రజా పాలన ఉత్సవాలను అడ్డుకునే ప్రయత్నం చేయొద్దు. నిత్యావసరాల వస్తువుల పంపిణీ మాదిరి చీరల పంపిణీ కొనసాగుతున్న ప్రక్రియ అని అన్నారు. చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం నిలిపి వేయడం సరికాదు. ఎన్నికల సంఘం పునః సమీక్షించి, చీరల పంపిణీ పై ఆంక్షలు తొలగించాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. చీరల పంపిణీ యధావిధిగా కొనసాగేలా చర్యలు చేపట్టాలని జీవన్ రెడ్డి కోరారు. డిసెంబర్ 25 గడువులోగా లబ్ధిదారులు ఇళ్ళలోకి చేరాలనీ లేఖా రాసిన అని తెలిపారు. డబుల్ బెడ్రూంలో అన్ని సౌకర్యాలు కల్పించిన విద్యుత్ సౌకర్యం, మిషన్ భగీరథ ద్వారా నీటి వసతి కల్పించినం, గత ఎన్నికల కన్న రెండు మసాలా ముందు మౌలిక వసతులు కల్పించకుండానే ఎన్నికల్లో లబ్దిపొందేలాఇల్లు పంపిణీ చేశారు. పట్టణంలో అనుమతులకు భిన్నంగా నిర్మించిన నిర్మాణాలు తోలగించాలి అని మాజీ మంత్రి జీవన్ అన్నారు.

## కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు చేయూత



**ప్రజాపక్షం/మల్యాల:**ఫ్రీడమ్ సన్ ఫ్లవర్ ఆయిల్ కంపెనీ ఆధ్వర్యంలో కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు సోమవారం 40 వేల రూపాయల విలువగల దుస్తులు కంపెనీ ప్రతినిధులు అందజేశారు.ఈ సందర్భంగా కంపెనీ ఎఎస్ ఎం రమేష్ కుమార్ , సిఎఫ్ఏ ఏజెంట్ వూటూరి నవీన్ కుమార్ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం కొండగట్టులోని బొమ్మలు,పూజ సామాగ్రి అమ్ముకునే దుకాణాలు ప్రమాదవశాత్తు పూర్తిగా కాలిపోవడం చాలా బాధాకరం. ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో పలు కుటుంబాలు సర్వస్వం కోల్పోయిన విషయాన్ని తెలుసుకున్న ఫ్రీడం సన్ ఫ్లవర్ ఆయిల్ ఎండి ప్రదీప్ చౌదరి, అక్షయ చౌదరి, వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డిలు స్పందించి ఫ్రీడమ్ ఆయిల్ తరపున కొండగట్టు ప్రమాద బాధితులకు సహాయ సహకారాలు అందించాలని సూచించడంతో ఈరోజు ఫ్రీడమ్ సంస్థ ఆధ్వర్యంలో కొండగట్టు బాధితులకు సహాయ సహకారాలు అందించమన్నారు ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిపి దారం ఆది రెడ్డి, సంతోష్, రాజశేఖర్, రాంబాబు, రాకేష్,వామన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు 20 వేలు అందజేసిన ఎంఆర్ఒ



**ప్రజాపక్షం/మల్యాల:**కొండగట్టు అగ్ని ప్రమాదంలో పూర్తిగా ధ్వంసం అయిన 25 షాపుల యజమానులకు జగిత్యాల కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం 20,000 వేల రూపాయల నగదు నష్ట పరిహారన్ని మల్యాల తహసీల్దార్ వసంత బాధితులకు అందజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.ఆమె వెంట ఆర్ ఐ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# యాదవుల ఆత్మగౌరవంపై దాడి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** నల్గొండ జిల్లా,తిప్పర్తి మండలం,ఎల్లమ్మ గూడెం గ్రామంలో యాదవ కుటుంబానికి చెందిన మామిడి లక్ష్మి, మామిడి గిరి యాదవులపై జరిగిన అవమానకరమైన సంఘటనను అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా యువజన విభాగం తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సాగర్ యాదవ్,ఏఐవైఎం పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంధనవేణి రాజేందర్ యాదవ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చీలారపు పర్వతాలు యాదవ్,యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవులు మాట్లాడుతూ,నల్గొండ జిల్లా, తిప్పర్తి మండలం, ఎల్లమ్మ గూడెం గ్రామంలో మామిడి లక్ష్మి, మామిడి గిరి యాదవులపై జరిగిన అవమానకర సంఘటనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులైన బోళ్ళ వెంకటరెడ్డి, ఉట్కూరి సందీప్ రెడ్డిలను కఠినంగా శిక్షించి,వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సంఘటనను ప్రోత్సహించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మంత్రివర్గం నుండి,కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరారు.ప్రభుత్వం వెంటనే స్పందించి, అవమానానికి గురైన మహిళను ఏకగ్రీవంగా సర్పంచ్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఇలాంటి దాడులు పునరావృతమైతే ప్రతిదాడులకు దిగుతామని యాదవ



నాయకులు హెచ్చరించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో గతంలో నిర్ణయించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల ఆధారంగా బీసీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు అన్ని పార్టీల నియోజకవర్గ బాధ్యులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు పోసాని శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని లక్ష్మణ్ యాదవ్, జిల్లా కార్యదర్శులు దారవేణి పోచం యాదవ్, మంద భాస్కర్ యాదవ్, రామగుండం యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రాజేష్ యాదవ్, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు దాడి చంద్రమౌళి యాదవ్, యువజన విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తమ్మినవేని కుమార్ యాదవ్ ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, జిల్లా నాయకులు దారవేణి రాజు యాదవ్, గట్టయ్య యాదవ్, కేశవులు యాదవ్, సత్యం యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి

### జిల్లా పరిధిలో పోలీస్ ఆక్ట్ అమలు

### జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల :** ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఆర్జిదారుల నుండి 27 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు.

**జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు**

శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (డిసెంబర్ 1వ తేది



నుండి 31 వరకు) జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరదాని, నిబంధనలకు విరుద్ధిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## సర్పంచుల పదవి కోసం అభ్యర్థులు మేనిఫెస్టో ప్రకటన

**ప్రజాపక్షం/రామగిరి :** గ్రామాల్లో సర్పంచ్ పదవి కోసం అభ్యర్థులు మేనిఫెస్టో తయారు చేసి ప్రజల వద్దకు వెళ్లి వివరిస్తున్నారు సర్పంచ్ పదవి కోసం గ్రామ పంచాయతీ మేనిఫెస్టో 1. గ్రామంలోని వీరన్న స్వామి ఆలయం కోసం 1 ఎకరం భూమి విరాళంగా ఇస్తాను2. నేను అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు అందరి ఇంటి పన్ను చెల్లిస్తాను3. ఐదేళ్లు నేనే నల్లా బిల్లులు కడుతాను4. గ్రామంలో ప్రతి నెల ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు ఉచిత మందులు పంపిణీ5. గ్రామంలో ఉన్న ప్రతి దేవాలయానికి ఉత్సవాల కోసం రూ.50,000 ఆర్థిక సాయం6. వినాయక చవితి సందర్భంగా అన్ని ఉత్సవ కమిటీలకు విగ్రహాలు ఉచితం7. గ్రామంలోని మసీదు, చర్చిలకు కూడా ప్రార్థనల కోసం ఏటా రూ.50,0008. ప్రభుత్వ పాఠశాలల్లో ఆగస్టు 15, జనవరి 26 కార్యక్రమాల కోసం విద్యార్థులకు బహుమతులు9. బాగా చదివే విద్యార్థులకు ప్రతి తరగతి నుంచి ఇద్దరికి ప్రతి సంవత్సరం రూ.2,000 స్కాలర్షిప్10. ఇతర గ్రామాల్లోకి వెళ్లి చదువుకునే 10 మంది విద్యార్థులకు ప్రతి సంవత్సరం సైకిళ్లు ఉచితం.11. సంక్రాంతి పండుగకు ముగ్గుల పోటీ బహుమతులకు రూ.5,000.12. అయ్యప్ప మాలధారులకు నిత్య అన్నదానం13. దసరా సందర్భంగా 100 మంది పేదలకు బట్టల పంపిణీ14. ఎంపిక చేసిన 10 మంది పేద మహిళలకు కుట్టు మిషన్లు ఉచితం15. గ్రామంలో సొంత ఖర్చులతో గ్రంథాలయం ఏర్పాటు16. వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ఇంటింటికి ఉచితంగా మినరల్ వాటర్ సరఫరా17. పెళ్లిళ్లు, జాతరలకు డీజే, మైక్ ఉచితం.18. మరణించిన వారికి శవ భద్రపరిచేందుకు ఫ్రీజర్ ఉచితం19. స్మశానానికి వైకుంఠ రథం ఏర్పాటు20. పేద కుటుంబాల్లో ఆడపిల్ల వివాహానికి చీర–సారే కానుక21. వికలాంగులకు ఉచిత ట్రైసైకిళ్లు వంటి ప్రకటనలు చేస్తున్నారు.

## సూపర్ మార్కెట్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/మల్లాపూర్:** మండలంలోని మొగిలిపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఆర్ సూపర్ మార్కెట్ ను నిర్వాహకులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు నిత్యవసర సరుకులు అందుబాటులో ఉండేలా గ్రామంలో సూపర్ మార్కెట్ని ప్రారంభించడం సంతోషదాయకమని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జేల్లా ప్రసాద్, నాయకులు డీలర్ మల్లయ్య నాగరాజు, రాజారెడ్డి నిర్వాహకులు ఉ న్నారు.

## మల్యాల మండలంలో రెండో రోజు 213 నామినేషన్లు

**ప్రజాపక్షం/మల్యాల:**జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని మల్యాల, ముత్యంపేట, తక్కళ్ళ పెల్లి, రామన్న పేట, రా ంపూర్ లో గల నామినేషన్ల కేంద్రాల్లో 19 సర్పంచ్ పదవులకు రెం డో రోజు 48 ,186 వార్డు సభ్యుల స్థానాలకు గాను 165 నామినేషన్లు దాఖలు అయినట్లు ఎంపిడివో స్వాతి తెలిపారు.రెండో రోజు నామినేషన్ల పక్రియ రాత్రి వరకు కొనసాగిందనీ ఆమె తెలియజే శారు.

## యువ మహిళకు అవకాశం ఇవ్వండి

**ప్రజాపక్షం/గోదావరిఖని:** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని విలేజి అంతర్గాం గ్రామ సర్పంచి అభ్యర్థినిగా గ్రామానికి చెందిన కాంపెల్లి మౌనికమల్లిఖార్జునస్వామి సోమవారం నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. సమస్యల పరిష్కారంలో పారదర్శకత పాటిస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేసేలా కృషి చేస్తానన్నారు. ప్రజలకు సేవా చేయాలనే ఆలోచనతో తన భర్త, కుటుంబసభ్యుల సహకారంతో ఎన్నికల్లో పోటీ చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తానని, తనను ప్రజలు ఆశీర్వదించాలని విలేజి అంతర్గాం ఓటర్లను ఆమె కోరారు.


# విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేలా బోధన చేయాలి

## సంయుక్త సంచాలకులు సత్యనారాయణ రెడ్డి

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ అర్బన్‌లో గల శాంతినగర్ ప్రాథమిక పాఠశాల,కస్బా ఉన్నత పాఠశాలలను వరంగల్ సంయుక్త సంచాలకులు సత్యనారాయణ రెడ్డి సందర్శించారు.మొదటగా శాంతినగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల యొక్క తొలి మెట్టు సామర్థ్యాలను ఆయన పరిశీలించారు.అదేవిధంగా, మూడవ తరగతి విద్యార్థుల త్వరలో జరగబోయే ఫౌండేషన్ లర్నింగ్ స్టడీ గురించి ఉపాధ్యాయులకు వివరించారు.అందుకు తగిన విధంగా సంసిద్ధులు కావాలని ఉపాధ్యాయులకు,విద్యార్థులకు సూచించారు.విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించిన అనంతరం వారిని అభినందించారు.తదుపరి,నిర్మల్ పట్టణంలోని కస్బా ఉన్నత పాఠశాలను సందర్శించి,ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించి రికార్డులను పరిశీలించారు.అక్కడ జరుగుతున్న విద్యా కార్యక్రమాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా,మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి,భోజనం నాణ్యత గురించి విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉపాధ్యాయులందరూ విద్యాశాఖ సూచించే అన్ని కార్యక్రమాలను నూటికి నూరు శాతం అమలు చేసి,విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు సాధించేలా బోధన చేసి,అందుకు తగిన విధంగా కృషి చేయాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రీ-ప్రైమరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఒక రోజు శిక్షణ..

ప్రీప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు నిర్వహించిన ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న ముఖ్య అతిథిగా మాట్లాడారు.పూర్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల పట్ల తీసుకోవాల్సిన చర్యల గురించి వివరిస్తూ,ఈ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కృషి చేయడం ద్వారా



ప్రాథమిక పాఠశాలలో ఎన్రోల్‌మెంట్ పెరగడానికి కృషి చేయాలని సూచించారు.ప్రభుత్వం ద్వారా అందించే బాలా పెయింటింగ్ (BALA Painting), ఇండోర్‌ఔట్‌డోర్ ప్లే మెటీరియల్ యూనిఫామ్‌లు టైబెల్ట్స్‌ను పిల్లలకు అందించాలని సూచించారు.త్వరలోనే అన్ని పాఠశాలల్లో పూర్తిస్థాయిలో వసతులు విద్యాశాఖ ద్వారా సమకూర్చుతామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త నర్సయ్య,రిసోర్స్ పర్సన్స్ గోపాల్,వనజ,శ్రీనివాస్ రెడ్డితో పాటు 14 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# నూతన డిసిసి అధ్యక్షుడిని సన్మానించిన శ్రీహరి రావు,పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు ,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ని మాజీ అధ్యక్షుడు,నిర్మల్ నియోజకవర్గం ఇంచార్జ్ కూచాడి శ్రీహరిరావు,మాజీ జెడ్పిటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి సోమవారం ఘనంగా సన్మానించారు.శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.వ్యక్తిగత పర్యటన నిమిత్తం అమెరికాలో ఉన్నందున డీసీసీ అధ్యక్షుడిని సోమవారం రోజు సత్కరించినట్టు తెలిపారు.రాష్ట్రంలో ఇంద్రమ్మ సర్కార్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను భారీ మెజార్టీలో గెలిపించాలని అన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

## ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ,డా.జి.జానకి షర్మిల ఐపీఎస్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం అందించడమే లక్ష్యంగా సోమవారం నిర్మల్ జిల్లా పోలీస్ ముఖ్య కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు.ఫిర్యాదులు స్వీకరించిన వెంటనే,ఎస్పీ బాధితుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా ఆదేశాలు జారీ చేశారు.బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ,వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ డా.జి.జానకి షర్మిల మాట్లాడుతు పోలీస్ సేవలు ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా,ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.పోలీస్ అధికారులు,సిబ్బంది పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి,వారి ఫిర్యాదుల స్వీకరించాలని,అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు.దీని ద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగుతుందని ఆమె పేర్కొన్నారు.గ్రీవెన్స్ డే లో వచ్చిన ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ,ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటతికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని ఎస్పీ వివరించారు.ప్రజలు నేరుగా తమ సమస్యలను తమ దృష్టికి తీసుకురావడం



ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.గ్రీవెన్స్ డే లో వచ్చిన ప్రతి ఫిర్యాదుపై సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి,ఫాలో అప్ చర్యలు తీసుకుంటూ,సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని చెప్పారు.బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే తమ ప్రధాన లక్ష్యం అని ఎస్పీ స్పష్టం చేశారు.

# మానవత్వం చాటుకున్న వాడేకర్ లక్ష్మణ్




**ప్రజాపక్షం/బైంసా :** మోటివేషనల్ స్పీకర్,ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మ ణ్,ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆగ్నే వైశాలి అనే పేషెంట్‌కు అత్యవసరంగా అవసరమైన (ఎ) పాటివ్ (పిఆర్‌బిసి) రక్తాన్ని తక్షణమే దానం చేసి ప్రాణరక్షకుడిగా నిలిచారు.ఇది ఆయనకు 26వ సారి రక్తదానం.ప్రతి నాలుగు నెలలకు ఒక సారి రక్తదానం చేయడం ద్వారా సమాజానికి సేవ చేయడాన్ని ఆయన నిత్యకృత్యంగా మార్చుకున్నారు.ఈ సేవాభావాన్ని అడ్వకేట్ ప్రసంజిత్ ఆగ్నే,సంగానంద్ ఆగ్నే తదితరులు అభినందించారు.

# డి.ఇడ్. పరీక్షకు 83 మంది హాజరు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కస్బా యందు జరుగుచున్న డి.ఇడ్ మొదటి సంవత్సరం పరీక్షల్లో భాగంగా సోమవారం 93 మంది విద్యార్థులకు గాను 83 మంది విద్యార్థులు హాజరుకాగా పదిమంది గైరాజరయ్యారు.పరీక్ష కేంద్రాన్ని పాఠశాల విద్యాశాఖ వరంగల్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కే.సత్యనారాయణ రెడ్డి,నిర్మల్ ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ముడారపు పరమేశ్వర్ సందర్శించారు.పరీక్ష కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్ ను సైతం ఏర్పాటు చేశారు.మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచారు.

# బైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్‌కు ఘన వీడ్కోలు

**ప్రజాపక్షం/బైంసా :** నిర్మల్ ఎస్పీ జి.జానకి షర్మిల ఆధ్వర్యంలో సన్మానం ఉన్నత సేవలు అందించాలని ఆకాంక్ష బైంసా అడిషనల్ ఎస్పీగా సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన అవినాష్ కుమార్ ఐపీఎస్‌కు కొత్తగూడెంకు బదిలీ అయిన సందర్భంగా,నిర్మల్ జిల్లా పోలీస్ క్యాంపు కార్యాలయంలో నిన్న ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ అధ్యక్షత వహించి,ఆయనను సన్మానించారు.ఈ వీడ్కోలు కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు,సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల మాట్లాడుతూ,అవినాష్ కుమార్ ఐపీఎస్ బైంసా సబ్ డివిజన్ ప్రాంతంలో అత్యంత నిబద్ధతతో,ప్రజలతో సాన్నిహిత్యం ఏర్పరచుకొని పనిచేశారని కొనియాడారు.భవిష్యత్తులో కూడా ఇదే క్రమంలో ఉత్తమ సేవలందించి,పోలీసు శాఖకు మరింత గౌరవన్ని,మచి పేరును తీసుకురావాలని తాను ఆశిస్తున్నానని తెలిపారు.జిల్లా ఎస్పీ మేడం తనకు ఎంతో మార్గదర్శనం చేశారని,మేడమ్ వద్ద పనిచేయడం ద్వారా తాను అనేక విషయాలను నేర్చుకున్న అనుభవాలను తన కొత్త బాధ్యతల్లోనూ కొనసాగించి,మరింత శ్రద్ధతో పనిచేస్తానని తెలిపారు.ఈ వీడ్కోలు సమావేశంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్,బైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ ఐపీఎస్ తో పాటు నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన,ఇన్స్పెక్టర్లు,ఆర్ఐలు,ఎస్ఐలు,ఆర్ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ అండర్ -14 క్రికెట్ జట్ల ఎంపిక ప్రారంభం

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్( ఎస్.జి.ఎఫ్) ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా స్థాయి అండర్14 బాలుర క్రికెట్ జట్ల ఎంపిక పోటీలు లక్కీ క్రికెట్ అకాడమీలో ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి(డీఈఓ) డి.భోజన్న అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవంలో ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ ఏ.రవీందర్ గౌడ్,ఆర్గనైజర్ బి.వెంకటరమణ,లక్కీ క్రికెట్ అకాడమీ డైరెక్టర్ సుదర్శన్,వ్యాయామ ఉపాధ్యాయ సంఘ నాయకులు డేవిడ్ బెనహర్,వి.భూమన్న,సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.శ్రీనివాస్,ముఖిమ్,నచ్చేందర్,మారుతీ,ప్రేమలతతో పాటు ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు,క్రీడాకారులు పాల్గొన్నారు.జిల్లా ఎంపికల అనంతరం,ప్రతిభ ఆధారంగా అండర్14 బాలుర విభాగంలో మొత్తం 17 మంది



క్రీడాకారులను ఎంపిక చేశారు.ఎంపికైనా వారి జాబితాలో జే.వీరాజ్,పి.దీక్షిత్,కె.శ్రీవత్సవ్, జే.సిద్ధార్థ, ఎం.రిషి, ఆర్.చరణ్ తేజ,ఎస్.సూర్య తేజ,ఎం.శివ తేజ,ఆర్ .కపిల్, జి.నీరజ్,టి.భువన చంద్ర,శివ ప్రసాద్,జోయెల్ దేవిస్,పి.ఆదీష్,చి.యోగేష్,జే.కరణ్,షాన్విత్ ఉన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/ముధోల్ :** ముధోల్ మండల కేంద్రానికి చెందిన గడ్డం నవీన్(రమేష్) ఇల్లు ఇటీవల షార్ట్ సర్క్యూట్‌తో ఇళ్ళు కాలిపోవడంతో బాధిత కుటుంబ సభ్యులను సోమవారం మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ పరామర్శించారు.కాలి పోయిన ఇంటిని స్వయంగా పరిశీలించి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు.కాలి పోయిన ఇంటిని స్వయంగా పరిశీలించి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు.ఇల్లు కాలిపోవడంతో ఇంట్లో ఉన్న ప్రతి వస్తువు,డబ్బులు సైతం కాలి బూడిదయ్యాయని వారి ఆవేదన తెలిపారు.నిరుపేద కుటుంబం అవ్వడంతో జరిగిన నష్టాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు.దీంతో బాధిత కుటుంబ సభ్యులకు తాను అండగా ఉన్నామని మాజీ ఎమ్మెల్యే వారికి హామీనిచ్చారు.కాంగ్రెస్ యువ నాయకులు అష్టా గ్రామానికి చెందిన రావుల శ్రీనివాస్ మాజీ ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆర్థిక సహాయాన్ని అందించి వారికి ధైర్యాన్నిచ్చారు.తమ నాయకులు,కార్యకర్తలు అందరూ అండగా ఉంటారని తెలిపారు.ఆర్థికంగా బాధిత కుటుంబ సభ్యులకు చేయుతనందించినందుకు మాజీ ఎమ్మెల్యే వారిని కొనియాడారు.అదేవిధంగా బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుండి నష్ట పరిహారం అందేలా చూస్తానన్నారు. మండల అధ్యక్షుడు రావుల గంగారెడ్డి,బ్లాక్ అధ్యక్షుడు శంకర్ చంద్రే,నాయకులు పల్లోల నాగేష్, అజీజ్,దిగంబర్,కిషన్ పటేల్,కిషన్ పతంగే,మాజీ ఉప సర్పంచ్ గడ్డం సుభాష్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# రోల్ ప్లే కాంపిటీషన్‌లో సోఫీనగర్ గురుకుల విద్యార్థులకు ప్రథమ స్థానం

## బహుమతులు అందించిన డిఇఒ

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** జిల్లాస్థాయి రోల్ ప్లే కాంపిటీషన్(పాత్ర పోషణ పోటీ) నారాయణ స్కూల్లో ఉల్లాసంగా జరిగింది.ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) చేతుల మీదుగా బహుమతులు ప్రధానోత్సవం జరిగింది.ఈ పోటీలలో సోఫీనగర్ గురుకుల పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు తమ అద్భుత ప్రదర్శనతో ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్నారు.అదేవిధంగా,కేజీబీవీ జామ్ 9వ తరగతి విద్యార్థులు ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు.మొదటి విజేతలైన సోఫీనగర్ గురుకుల పాఠశాల విద్యార్థులు,రాష్ట్రస్థాయి రోల్ ప్లే కాంపిటీషన్లో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు.ఈ రాష్ట్రస్థాయి పోటీలు రేపు ఎస్సీఈఆర్‌టీ గోదావరి ఆడిటోరియంలో జరగనున్నాయి.ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త నర్సయ్య,న్యాయ నిర్ణేతగా వ్యవహరించిన కుబీర్ ఎంఈఓ విజయ్ కుమార్,అలాగే ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,రవి,అనసూయ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల న్యాయమైన సమస్యల పరిష్కారనికై మహాధర్నా



**ప్రజాపక్షం/ కాగజ్ నగర్ :** జర్నలిస్టుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 3న హైదరాబాద్‌లో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ కాగజ్ నగర్ పట్టణంలో సోమవారం టియుడబ్ల్యుజె (ఐజెయు) ఆధ్వర్యంలో మహాధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. సంఘం రాష్ట్ర సభ్యులు తిరుమల చారి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ జమీల్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టుల సమస్యలు స్వరాష్ట్రంలో పరిష్కారం కాకపోవడం సిగ్గుచేటన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హామీలను విస్మరించిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తోందని విమర్శించారు. అక్రెడిటేషన్ పాలసీని ప్రకటించి కొత్త కార్డులు జారీ చేయాలని, ఆరోగ్యబీమా పథకాన్ని పునరుద్ధరించాలని, అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 3న హైదరాబాద్‌లోని సమాచార కమిషనర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాకు నియోజకవర్గంలోని జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు అనంతుల సురేష్, గంధం శ్రీనివాస్, షఫీ ఉల్లా, ముషాఖం అహ్మద్, మాజిద్ ఇక్బాల్, వాసి ఖాన్, నసీర్ ఖాన్, అహ్మద్ అమీన్ పాల్గొన్నారు.

# విద్యార్థులను కొట్టిన టీచర్‌ను తొలగించాలి



**ప్రజాపక్షం/ మంచిర్యాల :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆర్‌బిహెచ్‌వి పాఠశాలలో విద్యార్థులను విచక్షణారహితంగా కొట్టిన ఇంగ్లీష్ టీచర్‌ను విధుల నుంచి తొలగించాలి. సోమవారం పిడిఎస్‌యు, యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, యుఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి మాట్లాడుతూ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న ఋషి కుమార్, బ్లెస్సి, అక్షిత్, అశ్వితను శనివారం ఇంగ్లీష్ టీచర్ విచక్షణారహితంగా కొట్టారని తెలిపారు. బాధ్యులైన టీచర్‌ను తొలగించి, పాఠశాల యాజమాన్యంపై ఎంఇఒ, డిఇఒ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతకుముందు పాఠశాల ఎదుట తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి నిరసన తెలిపారు.

### ఇంటింటా భగవద్గీత ఉండాలి



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** ప్రతి ఇంటిలో భగవద్గీత ఉండాలని, ప్రతి ఒక్కరు గీతను నేర్చుకోవాలని శ్రీమద్భగవద్గీత సత్సంగం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు దాసరి భక్త రాజేశం అన్నారు. శ్రీరాంపూర్ కృష్ణ కాలనీలోని శివాలయ ప్రాంగణంలో సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం 27వ వార్షిక గీతా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాలతో అభిషేకం, విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. గత నెల రోజులుగా నస్పూర్ మండలంలోని 18 పాఠశాలల విద్యార్థులకు నేర్పించిన భగవద్గీత శ్లోకాలను వారిచే పారాయణం చేయించారు. కార్యక్రమంలో శ్రీరాంపూర్ సేవా సమితి అధ్యక్షురాలు ఉమారాణి పూర్ణాహుతి నిర్వహించారు. దాసరి భక్త రాజేశం, ఆధ్యాత్మిక బోధకులు మంతెన శ్రీనివాస్ మాట్లాడుతూ గత 32 సంవత్సరాలుగా భక్తులకు గీతను నేర్పుతున్నామని తెలిపారు. అనంతరం తీర్థ ప్రసాదాల వితరణ, 2000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కన్వీనర్ డిడి ప్రసాద్, వేముల రామౌళి, లక్ష్మీ నారాయణ, బాలకృష్ణ, వెంకటేశం, రాజేశ్వరి, రమాదేవి పాల్గొన్నారు.

# కన్వేయన్స్ డ్రైవర్ల వేతనాలు పెంచాలి



**ప్రజాపక్షం/ శ్రీరాంపూర్ :** శ్రీరాంపూర్ డివిజన్ పరిధిలోని ఎస్ఆర్‌పి ఓసిపిలో పనిచేస్తున్న కన్వేయన్స్ డ్రైవర్ల వేతనాలు పెంచాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని ఎస్‌సికెఎస్‌సిఐటియు బ్రాంచ్ సహాయ కార్యదర్శి కాసిపేట రాజేశం కోరారు. సోమవారం యూనియన్ ఆధ్వర్యంలో డ్రైవర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేశం మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కన్వేయన్స్ డ్రైవర్ల పరిస్థితి సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు లేక కుటుంబాలను పోషించుకోలేక సతమతమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు, వాహన యజమానులు సానుకూలంగా స్పందించి వేతనాల పెంపు, ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. లేకుంటే పోరాటాన్ని వివిధ రూపాల్లో ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంపత్ రావు, కలవేని సతీష్, తోకల రాజుకుమార్, వినయ్, సూర అనీల్, నవీన్, శ్రావణ్, వెంకటేష్, రవి, సంతోష్ పాల్గొన్నారు.

# బాధితులకు సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



**ప్రజాపక్షం / మందమర్రి :** కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు మందమర్రి పట్టణంలోని ఎంఎల్‌వి క్యాంప్ కార్యాలయంలో బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయం కావలసిన వారు సోమవారం, మంగళవారం, బుధవారం రోజులలో తమ దరఖాస్తులను ఎంఎల్‌వి క్యాంప్ కార్యాలయంలో సమర్పించుకోవచ్చని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయాన్ని చేరవేయడం తమ బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సుదర్శన్, రాంచందర్, తిరుపతి, ఆంజనేయులు గౌడ్, కిరణ్, వేణు, సాగర్, సాయి శివ, మహేష్ పాల్గొన్నారు.

# గీతా జ్ఞానంతోనే మానవతా విలువలు




**ప్రజాపక్షం/ మంచిర్యాల టౌన్ :** మానసిక ప్రశాంతత, మానవతా విలువల పెంపునకు గీతా జ్ఞానమే సరైన మార్గమని ఐబిటి చుక్కారామయ్య హైస్కూల్ కరస్పాండెంట్ కొమ్ము దుర్గాప్రసాద్ అన్నారు. గీతా జయంతి సందర్భంగా సోమవారం స్థానిక కాలేజీ రోడ్‌లోని పాఠశాలలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ వేషధారణతో ర్యాలీ చేపట్టి, సామూహిక గీతా పఠనం చేశారు. సుమారు 500 భగవద్గీత పుస్తకాలను ఇంటింటికీ ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం రామ్‌నగర్‌లోని భగవద్గీత ధ్యాన మండలిలో జరిగిన కార్యక్రమంలో దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలో ఏ పుస్తకానికీ లేని విధంగా భగవద్గీతకు మాత్రమే జయంతి జరుపుకోవడం దాని ఔన్నత్యాన్ని చాటుతోందన్నారు. తెలంగాణలో భగవద్గీతను పాఠ్యాంశంగా బోధిస్తున్న ఏకైక పాఠశాల తమదేనని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు బర్ల తిరుపతి మాట్లాడుతూ మానవతా పునరుద్ధరణకు గీతా పారాయణమే మార్గమని, శ్లోకం మనసును మారుస్తుందని పేర్కొన్నారు. భగవద్గీత ధ్యాన మండలి నిర్వాహకులు డాక్టర్ గుర్రాల కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఇతర విద్యాసంస్థలకు ఆదర్శమని, పిల్లల హృదయాల్లో ధర్మజ్యోతిని వెలిగిస్తుందని కొనియాడారు.

# వంద శాతం ఫలితాలు సాధించాలి

**ప్రజాపక్షం / జన్నారం :** విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలని, దురలవాట్లకు దూరంగా ఉండాలని మంచిర్యాల జిల్లా ఇంటర్మీడియట్ ప్రాంతీయ పర్యవేక్షకులు అంజయ్య అన్నారు. జన్నారం మండల కేంద్రంలోని రాఘవేంద్ర కరిముల జూనియర్ కళాశాలను సోమవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా తరగతులను పర్యవేక్షించి విద్యార్థులతో ముచ్చటించారు. మత్తు పదార్థాలకు బానిసలై జీవితాన్ని పాడు చేసుకోవద్దని సూచించారు. కళాశాల పనితీరు బాగుందని ప్రిన్సిపాల్ ఏదులాపురం లచ్చన్నను అభినందించారు. కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

### పొద్దుపోయేంత వరకు కొనసాగిన నామినేషన్లు

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** సోమవారం నామినేషన్ల ప్రక్రియ రెండో రోజు కొనసాగింది. ఉదయం ప్రారంభమైన నామినేషన్లు పొద్దుపోయేంత వరకు కొనసాగింది. బంజపల్లి, అచ్చంపేట్, సుల్తాన్‌నగర్ గ్రామాలకు చెందిన సర్పంచు, వార్డు సభ్యులకు పోటీ చేసే అభ్యర్థులు పెద్ద ఎత్తున తరలిరాగా సెంటిమెంటు ఉన్న అభ్యర్థులు రాత్రి వరకు తమ నామినేషన్ల ప్రక్రియను కొనసాగించారు. టోకెన్లు తీసుకున్న వారు సాయం త్రం వరకు ఉండి ఎంపీడీఓ శివకృష్ణ పంచాయతీ కార్యదర్శులు, ఎన్నికల ప్రక్రియలో విధులు నిర్వహించే అధికారులందరూ కార్యాలయంలోనే ఉండిపోవాల్సి వచ్చింది.



### అయ్యప్ప ఆలయంలో అన్నమహా ప్రసాద కార్యక్రమం



**ప్రజాపక్షం / మందమర్రి :** మందమర్రి శ్రీహరిహర దేవస్థానం అయ్యప్ప ఆలయంలో వార్షిక అన్నమహా ప్రసాదం కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. డిసెంబర్ ఒకటవ తేదీ నుంచి జనవరి 14న మకర సంక్రాంతి వరకు నిరంతరం భక్తులకు అన్నదానం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఏరియా జిఎం రాధాకృష్ణ దంపతులు, మాజీ ఎంఎల్‌సి నల్లాల ఓదెలు దంపతులు హాజరయ్యారు. వేకువజామునే అయ్యప్ప పీఠం ప్రతిష్ఠ కార్యక్రమానికి విచ్చేసిన జిఎం రాధాకృష్ణ పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తానని తెలిపారు.

### కోల్ ఇండియా కబడ్డీలో సింగరేణి రన్నరప్

**ప్రజాపక్షం / మందమర్రి :** ఇంటర్ కంపెనీ కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ టోర్నమెంట్‌లో సింగరేణి జట్టు రన్నరప్ గా నిలిచి సిల్వర్ మెడల్ సాధించింది. నవంబర్ 28 నుండి 30 వరకు ఈ పోటీలు జరిగాయి. ఫైనల్ లో మహారాష్ట్ర వెస్టర్న్ కోల్ ఫీల్డ్స్ జట్టుతో తలపడి స్వల్ప తేడాతో ఓడిపోయి ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది. సింగరేణి జట్టులో మందమర్రి ఏరియాకు చెందిన కెకె 5 సీనియర్ మైనింగ్ సర్దార్ శివకృష్ణ, కాసిపేట2 సీనియర్ మైనింగ్ సర్దార్ రమేష్ ఉత్తమ ప్రతిభ కనబరిచారు. క్రీడాకారులను మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అభినందించారు.



### జనావాసాల మధ్య బ్రాందీ షాపు వద్దు

**ప్రజాపక్షం / రెబ్బెన :** ప్రజల రాకపోకలతో రద్దీగా ఉండే ప్రాంతంలో బ్రాందీ షాపును ఏర్పాటు చేస్తే ఊరుకోమని గోలేటి గ్రామానికి చెందిన మహిళలు హెచ్చరించారు. సోమవారం వారు షాపు ముందు బైఠాయించి ధర్నా నిర్వహించారు. విద్యార్థులు, మహిళలతో ఎప్పుడూ రద్దీగా ఉండే ప్రాంతంలో బ్రాందీ షాపును ఏర్పాటు చేయడం సరికాదని అన్నారు. సమీపంలోనే ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఉందని, దీనివల్ల విద్యార్థులకు, ప్రజలకు ఇబ్బందికరంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి జన సంచారం లేని ప్రాంతానికి షాపును మార్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సొల్లు లక్ష్మి, కుసుమ విజయ, టిల్లు రవి, రాయిళ్ల నరసయ్య, మహిళలు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో చనిపోయిన వారి పేర్లు

## ఎడపల్లి మండలంలో తప్పుల తడకగా ఓటరు జాబితా

### ఒక్క వార్డులోనే 8కిపైగా మృతుల ఓట్లు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించాలని, పొరపాట్లకు తావు ఇవ్వొద్దని ఎన్నికల అధికారులు సమావేశాలు నిర్వహించి చెప్తున్నా.., క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బంది మాత్రం నిర్లక్ష్యం వీడటం లేదు. ఏళ్ల క్రితమే మరణించిన వారి పేర్లు కూడా జాబితాలో కనిపించడం, పలువురి పేర్లు తప్పుగా నమోదు కావడం, కొందరికీ రెండు చోట్ల ఓటు హక్కు ఉండటం సిబ్బంది పనితీరుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. చనిపోయిన వారి పేర్లు జాబితాలో ఉంటాయంటూ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**ఎడపల్లి మండలంలో వెలుగులోకి...**

ఎడపల్లి మండలంలో 17గ్రామాలున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల కోసం అధికారులు తుది ఓటరు జాబితా విడుదల చేశారు. ప్రస్తుతం మండలంలో మొత్తం 31,749మంది ఓటర్లు ఉన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల తరువాత తయారు చేసిన ఓటరు జాబితాను రెవెన్యూ అధికారులు పంచాయతీరాజ్ శాఖకు అప్పగించారు. వాటిని సదరు శాఖ అధికారులు ఎంపీటీసీ స్థానాల వారిగా ఒక జాబితా, వార్డుల వారిగా మరో జాబితా రూపొందించారు. వాటిని బిఎల్వోలతో పాటు పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు పరిశీలించాక తుది ఓటరు జాబితాను ప్రదర్శించారు. ఇంత వడబోసిన పలు గ్రామాల్లో మరణించిన వారి పేర్లు ఉండటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మచ్చుకు మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో ఒక్క మూడవ వార్డులోనే లింబాజీ సందీప్, లింబాజీ శివరాం, కోడెల గంగుబాయి, న్యాకఫోడ్ లక్ష్మి, సాయి చరణ్ మిద్దె లక్ష్మణ్ బండారు భూదేవి వంటి వారు మృతి చెందారు. అయిన వారి పేర్లు ప్రస్తుత ఓటరు లిస్టులో కనబడటంతో జనాలు అవాక్కవుతున్నారు. ఇలా ఒక్క వార్డులోనే ఇంతమంది ఉంటే మండలం మొత్తంలో ఇంకెంత మంది ఉన్నారో అని పలువురు పేర్కొంటున్నారు. అయితే ప్రతి గ్రామంలో పది మందికి పైగానే మరణించిన వారి పేర్లు ఉన్నట్లు తెలుస్తుంది. అధికారులు దృష్టి సారించి మరణించిన వారి పేర్లు తొలగించాలని, అర్హుల పేర్లు చేర్చాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై తహసీల్దార్ దత్తాత్రిని వివరణ కోరగా.. మరణించిన వారి పేర్లు ఓటరు జాబితాలో ఉంటే బిఎల్వోలతో విచారణ చేయించి చర్యలు తీసుకుంటామన్నారు. జిపి ల వారిగా నిర్వహించే సమ్మరి రివిజన్ లో మృతి చెందిన వారి పేర్లు తొలగిస్తామన్నారు.



## కాంగ్రెస్ నుండి 22 మంది బిజెపిలో చేరిక

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** మహ్మద్‌నగర్ మండలంలోని తుంకిపల్లి గ్రామానికి చెందిన 22 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీజేపిలో చేరారు. భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజులు ఆధ్వర్యంలో వారు బీజేపిలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పిన చిన్నరాజులు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. దేశంలో నరేంద్రమోడీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వారే స్వయంగా బీజేపిలో చేరినట్లు పేర్కొన్నారు. జిల్లా కౌన్సిల్ మెంబర్ అనిల్‌సేట్, మండల అధ్యక్షులు శ్రీకాంత్, లింగాల శంకర్, జ్ఞానేశ్వర్, రాజు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న బకాయిలను సకాలంలో రికవరీ చేయాలి



**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ మున్సిపల్ పరిధిలో ఉన్న పెండింగ్ బకాయిలను సకాలంలో రికవరి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ మున్సిపల్ అధికారులకు సూచించారు. సోమవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో కలిసి బోధన్ మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్‌లు, నీటి కుళాయి ఛార్జీల స్థితిని సమీక్షించారు. పెండింగ్ బకాయి వసూళ్ల సామార్థ్యాన్ని పెంపొందించాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని బకాయిలను రికవరీ చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. రాకాసిపేటలోని వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (డబ్ల్యూటీపీ) ని సందర్శించి ఫిల్టర్ మీడియా రిప్లేస్‌మెంట్ పనులను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు వేగవంతం చేయాలని అన్నారు. మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## ఐకెపి గ్రామ సంఘాల ఆడిట్



**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో సోమవారం మోర్తాడ్ మండలంలోని ఐకెపి, గ్రామ సంఘాల అంతర్గత ఆడిట్ డిఎంజి ద్వారా నిర్వహించడం జరిగింది. ఇందులో 20252026 సంవత్సరానికి సంబంధించిన అన్ని రకాల ఆర్థిక లావదేవీలు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ ఐకెపి, ఎపిఎం శ్యామ్, సీసీలు తడకల శ్రీనివాస్, మహేందర్, గాజుల శ్రీనివాస్, సంతోష్, వీఓఏ లు తదితరులు పాల్గొన్నారు.

## 3వ విడత సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధం



**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** గ్రామపంచాయతీలకు 3వ విడతలో జరిగే సర్పంచ్ ఎన్నికలకు పూర్తి ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీఓ రాజశ్రీనివాస్ తెలిపారు. 14 గ్రామపంచాయతీలకు, వార్డు మెంబర్లకు ఈనెల 3నుంచి 5 వరకు నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుందని అందుకుగాను 4 క్లస్టర్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మొదటి క్లస్టర్ కమ్మర్‌పల్లిలో కమ్మర్‌పల్లి, నాగపూర్, ఉప్లూర్, ఆర్ఆర్‌నగర్ జీపీలకు సంబంధించిన సర్పంచ్, వార్డు మెంబర్లు నామినేషన్లను వేయాల్సి ఉంటుందని ఈ క్లస్టర్‌కు కె రాజన్న రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. అదేవిధంగా 2వ క్లస్టర్ చౌట్‌పల్లిలో చౌట్‌పల్లి, బషీరాబాద్, హాసకొత్తూర్ జీపీలకు నామినేషన్ రిటర్నింగ్ అధికారిగా కె.గంగాధర్, మూడో క్లస్టర్ కోనసముందర్‌లో కోనసముందర్, అమీర్‌నగర్ జీపీలకు మధుపాల్, నాలుగో క్లస్టర్ కోనాపూర్‌లో కోనాపూర్, డీసీ తండా, కెసి తండా గ్రామపంచాయతీలకు నామినేషన్లు వేయుటకు రిటర్నింగ్ అధికారిగా రాంప్రసాద్ వ్యవహరిస్తారని ఎంపీడీఓ తెలిపారు.

## అవగాహన, అనుభవంతోనే గ్రామాభివృద్ధి

**సర్పంచ్ బరిలో పాత్రికేయుడు**



**ప్రజాపక్షం/గోదావరిఖని :** గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన, పరిష్కారం విషయంలో అనుభవం ఉన్న తనను గ్రామ పంచాయతీ సర్పంచి ఎన్నికల్లో గెలిపిస్తే గ్రామాభివృద్ధి జరుగుతుందని, ఈ విషయంలో సరైన నిర్ణయాన్ని గ్రామ ప్రజలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం కుందనపల్లి గ్రామ సర్పంచి అభ్యర్థి ఎనగంటి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. సోమవారం ఆయన గ్రామ సర్పంచి అభ్యర్థిగా పెద్దంపేట నామినేషన్ దాఖలు కేంద్రంలో నామినేషన్ పత్రాలు అందజేశారు. ఉన్నత విద్యావేత్తగా, రాజకీయ నాయకుడిగా, సీనియర్ పాత్రికేయుడిగా, గ్రామ భూనిర్వాసితుడిగా తాను గత 30 ఏళ్ల నుంచి ఎన్‌టిపిసి నిర్వాసిత, పునరావాస గ్రామ సమస్యల పరిష్కారానికై పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. పూర్తి కార్యచరణ ప్రణాళిక ద్వారా గ్రామ సమస్యలను ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి జరిగేలా చూస్తానన్నారు. ఎన్నికల్లో తనకు ఓటు వేసి సర్పంచిగా గెలిపించాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు.

## వర్ని ఎంపిడిఒ కార్యాలయాన్ని సందర్శించిన నోడల్ అధికారి



**ప్రజాపక్షం/బోధన్:** తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ రెండవ సాధారణ ఎన్నికల సందర్భంగా సోమవారం నోడల్ అధికారి శ్రీనివాస్, వర్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. గ్రామ పంచాయతీలకు వెళ్లే సామాగ్రి వస్తువులను పరిశీలించారు. ఎన్నికలు జరిగే ప్రదేశాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్, ఎంపీఓ మారుతి తదితరులు పాల్గొన్నారు.

## మోర్తాడ్‌లో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం పరిష్కార వేదికను ఏర్పాటు చేసినట్లు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కె.నాగేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. మోర్తాడ్ మండల కేంద్రంలోని (33/11) కెవి విద్యుత్ ఉపకేంద్రంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఈ నెల మూడవ తేదిన బుధవారం మోర్తాడ్‌లోని అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయంలో ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు ఈ వేదిక నిర్వహించబడుతుందని అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కె.నాగేశ్వర్ తెలిపారు. మోర్తాడ్, ఏర్గట్ల, కమ్మర్‌పల్లి మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కె.నాగేశ్వర్, అసిస్టెంట్ ఇంజనీర్ రమేష్ లు తెలిపారు.

## సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** మండల కేంద్రానికి చెందిన వినీలప్రదీప్ సోమవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకెట రవి, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్ నాయకులు, కార్యకర్తల మధ్య ముత్యాల సునీల్ కుమార్ వినీలప్రదీప్ పార్టీలోకి ఆహ్వానించారు.ఆకర్షితులై కాం గ్రెస్ పార్టీలో చేరారని, పార్టీలో చేరడానికి సహకరించిన సునీల్‌కుమార్ మండల అధ్యక్షులు రవికి కృతజ్ఞతలు తెలిపారు.

## జాన్కంపేట్‌లో పోలీస్ కిష్టయ్య వర్ధంతి




**ప్రజాపక్షం/ఎడపల్లి:** మలిదశ తెలంగాణ పోరాట తొలి అమరుడు పుట్టకొక్కుల పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతిని ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ, మండల ముదిరాజ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేరకు సోమవారం ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి.కృష్ణ, హాజరై పోలీస్ కిష్టయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్ జనాభా ప్రాతిపదికన రాజకీయ పదవులు కేటాయించాలని, ముదిరాజ్‌ల డిమాండ్లను, హక్కులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మత్స్య సహకార సంఘంలో నిజామాబాద్ జిల్లా వెనుకంజలో ఉందని, వెంటనే అవసరమైన అనువుగు ఉన్న చోట మత్స్య సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఎడపల్లి ఎస్సై రమతో పాటు వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులు, స్థానిక నేతలు కిష్టయ్య చిత్ర పటానికి నివాళులు అర్పించారు. జిల్లా మండల ముదిరాజ్ సంఘం నాయకులు నాయిని బలరాం, మండల కమిటీ అధ్యక్షుడు సున్నపు ఒడ్డెన్న, ప్రధాన కార్యదర్శి జనార్ధన్ ముదిరాజ్, నెల్లి రాజు, రాధ కిషన్ గౌడ్, శేఖర్ రాజు, అబ్బన్న, కొండ అశోక్, నారాయణ, రాజ్ కుమార్, మనోజ్ కుమార్, భూపతి పాల్గొన్నారు.

## ఎన్నికల వేళ వాహనాల తనిఖీ

**ప్రజాపక్షం/బోధన్:** తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికలు 11వ తేది నుంచి జరగనున్న సందర్భంగా సోమవారం చందూర్ మండల పరిధిలో ఫ్లయింగ్ స్క్వాడ్ వినోద్ కుమార్, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ సాధన ఎన్నికలవేళ అభ్యర్థులు డబ్బులు, మద్యం సరఫరా చేస్తారని ఆరోపణలతో వాహనాల తనిఖీ నిర్వహించారు.



## బిఆర్ఎస్, సిపిఎంల నుండి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన బీఆర్ఎస్, సీపీఎం పార్టీలకు చెందిన నాయకులు తమ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన నేతలకు కాంగ్రెస్ కండువాలు కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టి అభ్యర్థులను గెలిపించే దిశగా పార్టీ శ్రేణులు, కొత్తగా చేరిన నాయకులు చురుగ్గా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బిరు సోమేశ్వర్, నాయకులు మహేందర్‌రెడ్డి, కుమారస్వామి, రమేష్, మల్లేష్, ఐలయ్య, అశోక్, రాజశేఖర్, మల్లయ్య, భాస్కర్, ముత్తయ్య, రాజు, పన్నీరు రాజు, పవన్ పాల్గొన్నారు.

## అండర్ పాస్ నిర్మాణం కోసం రాస్తారోకో



**ప్రజాపక్షం/జనగామ :**జనగామ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు నుండి సిద్దిపేటను కలుపు నిర్మాణం చేస్తున్న బైపాస్ రోడ్డుపై ఎల్లంలకు వెళ్లె దారిలో అండర్‌పాస్ నిర్మాణం చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం రాస్తారోకో నిర్వయించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ మాట్లాడుతూ గతంలో 132 రోజులు రిలే నిరాహార దీక్షలు చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే, ఎంపిలు హామి ఇచ్చారని అయినా అండర్‌పాస్ ఏర్పాటు చేయడం లేదన్నారు. ఆర్‌డిఓ గోపిరాం దీక్ష వద్దకు వచ్చి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశాడన్నారు. వెంటనే అండర్‌పాస్ నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. కాగా సిఐ సత్యనారాయణ రెడ్డి అక్కడకు చేరుకొని రాస్తారోకో చేస్తున్న వారి ఇలో మాట్లాడారు. ఎన్‌హెచ్ అధికారులతో మాట్లాడారు. రాస్తారోకో చేస్తున్న వారిని శాంతింపజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమటి సభ్యులు ఎండి అజారుద్దీన్, నాయకులు బూడిద ప్రశాంత్, ధరావత్ మహేందర్, పల్లెర్ల శంకర్, రాగల్ల అంజయ్య, ఆడ రమేష్, పాము బిక్షపతి, మంద నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# జోరందుకున్న నామినేషన్లు...



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:**సిద్దిపేట అర్బన్ మండలంలో రెండవ రోజు సర్పంచ్,వార్డు మెంబర్‌లకు భారీగా నామినేషన్‌లు దాఖలు చేశారు. సోమవారం ఏకాదశి మంచి రోజు కావడంతో అభ్యర్థులు తమ తమ నామినేషన్ పత్రాలను రిటర్నింట్ అధికారులకు అందజేశారు. సిద్దిపేట అర్బన్ మండలంలోని ఎన్సాన్‌పల్లి క్లస్టర్‌లో రాత్రి 7గంటల 30నిమిషాల వరకు 52 నామినేషన్‌లు వచ్చాయని,క్యూ లైన్‌లో ఉన్నావారికి టోకెన్లు జారీ చేసినట్లు,ఇంకా 13 మంది నామినేషన్ పత్రాలను స్వీకరించాల్సి ఉన్నట్లు,స్వీకరణ పూర్తి కావడానికి రాత్రి 9గంటలు కావచ్చని సమాచారం. 2వ రోజు అభ్యర్థులు తమ మద్దతుదారులతో భారీ ర్యాలీలు నిర్వహించి నామినేషన్‌లను దాఖలు చేశారు. ఎన్సాన్‌పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా లిహరిక కృష్ణమూర్తి,పోన్నాల గ్రామ సర్పంచ్ అభ్యర్థులుగా కెకెరావు,ఎర్ర శ్రావణ్,మందపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థులుగా పన్యాల అర్చన,కొమ్ము మమత రాజయ్య,పన్యాల అర్చనలు ర్యాలీగా వచ్చి నామినేషన్‌లు దాఖలు చేశారు. సిద్దిపేట అర్బన్ మండలంలోని 12గ్రామాలకు గాను రెండవ రోజు సర్పంచ్‌కు 29,వార్డులకు 153 నామినేషన్‌లు దాఖలు చేశారు. బక్రిచెప్యాల సర్పంచ్ అభ్యర్థిత్వానికి ఒక్క నామినేషన్‌కు దాఖలు కాకపోవడం గమనార్హం.

## ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారం చేస్తే చట్టరీత్యా చర్యలు

### సిద్దిపేట ట్రాఫిక్ ఎసిపి సుమన్‌కుమార్



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా కేంద్రంలో తోపుడు బండ్లు, చిరువ్యాపారులు పుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమాన్ కుమార్ హెచ్చరించారు. సోమవారం ట్రాఫిక్ పోలీస్ అధికారులతో పుట్‌పాత్‌ల వ్యాపారులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వారికి పలుమార్లు హెచ్చరించిన వారిలో మార్పు లేక పోవటంతో కఠిన చర్యలకు ఉపక్రమించారు. గత నెల రోజులుగా పలుమార్లు సూచనలు, హెచ్చరికలు చేసిన డిసెంబర్ 1 నుండి సిటీ పోలీస్ చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నట్లు ఏసిపి సుమన్ కుమార్ హెచ్చరించారు. ఈక్రమంలో పుట్‌పాత్ వ్యాపారులకు పెద్ద ఎత్తున జరిమానాలు విధించారు. పాదచారాలు రాకపోకలకు అంతరాయం కలుగకుండ ప్రతి ఒక్కరు పుట్‌పాత్‌లు స్వేచ్ఛగా ఉంచాలన్నారు. పుట్‌పాత్‌లను కేవలం పాదచారులు నడవటానికి వినియోగించాలన్నారు.పట్టణంలోని తోపుడు బండ్ల విక్రేతలు. టిఫిన్ సెంటర్లు. పండ్ల విక్రేతలు. ఇతర చిన్న వ్యాపారులు పుట్‌పాత్‌లను ఆక్రమించకుండ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పుట్‌పాత్‌లనుఆక్రమిస్తేచట్టరిత్యాచర్యలుతప్పవని హెచ్చరించారు.

## ఎన్నికల వేళ శాంతిభద్రలకు విఘాతం కల్గిస్తే చర్యలు

### ఎసిపి నరసింహులు



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు తప్పవని గజ్వేల్ ఎసిపి నరసింహులు హెచ్చరించారు. సోమవారం జగదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో ట్రబుల్ మాంగర్స్, సస్పెక్ట్స్‌లతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అక్రమాలు, వివాదాలు, ఘర్షణలు సృష్టించి శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అలాగే నేర చరిత కలిగి ఉన్న వ్యక్తులను స్థానిక తహసీల్దార్ ముందు బైండోవర్ చేయాలని ఎస్ఐని ఆదేశించారు. అలాగే గ్రామాలలో ఉద్రిక్తతలు తలేత్తకుండా పోలీసులు ప్రత్యేక చోరవ చూపాలని సూచించారు. అనంతరం సమస్యాత్మక గ్రామాలైన తిగుల్ , జగదేవ్‌పూర్ గ్రామాలలో ఎసిపి ఆధ్వర్యంలో పోలీసులు సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ మహేందర్‌రెడ్డి, ఎస్ఐ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి

**ప్రజాపక్షం/కొండపాక:**గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికలకు మూడవ విడత నామినేషన్ల స్వీకరణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కొండపాక ఎంపీడీవో వేంకటేశ్వర్లు, కుకునూరుపల్లి ఎంపీడీవో రాంప్రసాద్‌లు తెలిపారు.కొండపాక మండల పరిధిలో మొత్తం 15 గ్రామపంచాయతీలు ఉండగా, నామినేషన్ల స్వీకరణ కోసం వాటిని 5 క్లస్టర్లుగా విభజించారు.కొండపాక, సిరిసనగండ్ల, మర్పడగ, దుద్దెడ, వెలికట్ట గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యలయలలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేశారు.అలాగే కుకునూరుపల్లి మండల పరిధిలో 14 గ్రామపంచాయతీలు ఉండగా, నామినేషన్ల స్వీకరణ కోసం వాటిని నాలుగు క్లస్టర్లుగా విభజించారు.కుకునూరుపల్లి మెదిన్‌పూర్, మంగోల్, చిన్న కిష్టాపూర్ గ్రామాలలోని గ్రామా పంచాయతీ కార్యలయలలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

## చిటకోడూరు కాజ్‌వేను పరిశీలించిన అభిగౌడ్

**ప్రజాపక్షం/జనగామ:**జనగామ మండలంలోని చిటకోడూరు కాజ్‌వే ఇటీవల కురిసిన వర్షాలకు కొట్టుకుపోవగా తాత్కాలిక కాజ్‌వే నిర్మాణం జరుగుతుండడంతో సోమవారం భువనగిరి ఎంపి చామల కిరన్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆర్‌టిఎ సభ్యులు అభిగౌడ్ పరిశీలించారు. సోమవారం స్థానిన నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అభిగౌడ్ మాట్లాడుతూ భువనగిరి ఎంపి ప్రజల కష్టాల్ని తన కష్టంగా భావించే నాయకుడన్నారు. సమస్య ఏదైనా సదుద్దేశ్యంతో సమస్యలను పరిష్కరిస్తారన్నారు. ఎంపి చామల కిరన్ కుమార్‌రెడ్డి కాజ్‌వేపై దృష్టి పెట్టి పని చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భాస్కర్, యాసారపు కరుణాకర్, బాల్నె ఉమాపతిగౌడ్, సంగరి ప్రశాంత్ కమలాకర్, తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవ వార్డు సభ్యురాలికి పద్మశాలీల ఘన సన్మానం

**ప్రజాపక్షం/కమలాపూర్:**కమలాపూర్ మండలంలోని ఉప్పులపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో 6వ వార్డు సభ్యురాలు గాజుల రజిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కమలాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పద్మశాలీల ప్రత్యేక సమావేశంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం హన్మకొండ జిల్లా పక్షాన గాజుల రజితను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో బరిలో నిలబడిన సర్పంచులు, వార్డు మెంబర్లు అత్యధిక స్థానాల్లో గెలిచి పద్మశాలీల సత్తా చాటాలని, వార్డు సభ్యురాలు రజిత ఏకగ్రీవం మన కులానికి ఆదర్శం అని అన్నారు. ఒకే చోట ఇద్దరు నిలబడి ఎన్నికల్లో డబ్బులను వృధాగా ఖర్చు చేసి ఓటమి పాలు కాకుండా ఒక్కరే బరిలో నిలిచి కుల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, రాష్ట్ర కార్యదర్శి తవుటం రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడునల్ల సత్యనారాయణ, ప్రచార కార్యదర్శి పులికంటి రాజేందర్, మండల అధ్యక్షులు బొప్ప శివ శంకర్, పట్టణ శాఖ అధ్యక్షులు బైరి దశరథంమిట్టపల్లి ప్రభాకర్, వెల్ది కుమార్, పులికంటి ప్రభాకర్, వావిలాల మురళి, బైరి సహదేవ్, పద్మశాలి కులస్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆశావహులకు ఆశించిన మద్దతు లేదని ఆయా గ్రామాల సర్పంచుల అవేదన

### మున్సిపాలిటీ కావడంతో నాయకులకు నిరుత్సాహం




**ప్రజాపక్షం /గుమ్మడిదల:**రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్ ప్రకటన ఎప్పుడు విడుదల చేస్తుందని ఎదురు చూసిన గ్రామాల్లో మొదటి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినప్పటికి గతంలో 13 గ్రామ పంచాయతీలు ఉండడంతో ఎన్నికల సందడి భాగా కనిపించేది. 2025 ఎన్నికల సమయంలో 13 గ్రామ పంచాయతీలకు గాను ఐదు గ్రామ పంచాయతీలు మండల మున్సిపల్ కేంద్రంగా మారింది. ఈ ఐదు గ్రామ పంచాయతీలు పూర్తిగా పారిశ్రామిక వాడ ప్రాంతమే గత ఐదు సంవత్సరాలుగా గ్రామపంచాయతీ ఎలక్షన్లో ముగింపు తరువాత ఓడిపోయిన అభ్యర్థులు ప్రజా సేవతో పాటు ప్రజలలో దూసుకుపొతూ వచ్చే ఎన్నికలలో పోటీ చేద్దామని సర్వం సిద్ధం చేసుకుని సర్పంచులకు గాను వార్డు సభ్యులకు పోటీ చేసి గెలవాలన్న ఆశతో ఉన్న నాయకులకు మున్సిపాలిటీ కావడంతో వారి ఆశలు నిరాశలుగా మారాయి. మున్సిపాలిటీలో కౌన్సిలర్ పోటీ చేద్దామన్న తమ స్థాయి వార్డు మెంబర్ వరకే కానీ కౌన్సిలర్ కు పోటీ చేయలేమని అది పెద్ద ఖర్చుతో కూడిన వ్యవహారం కాబట్టి పారిశ్రామిక ప్రాంతం అయినటువంటి ఈ ఐదు గ్రామాల నాయకులకు నిరుత్సాహం మిగిలింది. మున్సిఫల ఏర్పాటుతో వారు ఆశించిన ఫలితం అందక ఆశ నిరుత్సాహం కావడంతో మండల నాయకులు నిరుత్సాహంతో మిగతా ఎనిమిది గ్రామ పంచాయతీ ఎన్నికలకు మద్దతుగా ముందుక రావడం లేదు. ఏనిమిది గ్రామ పంచాయతీ ఎన్నికలకు నామిషేషన్ జరిగినప్పటికి సర్పంచ్ పదవి పోటీ చేసే అభ్యర్థులకు కనీసం అధికార పార్టీ నుండి మద్దతు తెలపడానికి కూడా ముండల పార్టీ నాయకులు రావడంతో లేదంటే వారి నిరుత్సాహమే కారణమని తెలుస్తుంది. ప్రస్తుతం ఎనిమిది గ్రామ పంచాయతీలలో జరిగే ఎన్నికలలో పార్టీలకు సంబందించిన అభ్యర్థులు నామినేషన్ చేసినప్పటికి కనీసం వారికి మద్దతుగా అండగా కూడా నిలబడలేక పోతున్నారు. మరి ఈ లోపం ఎవరిది ప్రజలు రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి పార్టీ వైపు మొగ్గు చూపిస్తున్నప్పటికి మండల నాయకులు మాత్రం అభ్యర్థులకు ఎందుకు మద్దతు ఇవ్వడంలేదని ఆయాగ్రామాల అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ పార్టీ ఒక్కటే అయినప్పటికి పార్టీలో మాత్రం అటు కాటా వర్గం ఇటు వర్గం కావడంతో వారిలో విబేదాలతో గ్రామాల ప్రజలు అవతున్నారు. ఇది ఇలా ఉండగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాత్రం తమ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా నిలబడి వారి అభ్యర్థులను గెలిపించుకోవడానికి ప్రతి రోజు ఆయా గ్రామాలలో తిరుగుతూ పార్టీ కార్యకర్తలచే మంతనాలు జరుపుతున్నారు.